జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 13 సంచిక 301 విశాఖపట్నం | శనివారం 17 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00

### కోవిడ్ నివారణలో రాష్ట్రానికి అందిస్తున్న..

# సహాయానికి కృతజ్ఞతలు: జగన్

### కరోనా థర్డ్ వేవ్ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ






ఢిల్లీ,జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కోవిడ్ పరిస్థితి, వ్యాక్సినేషన్ అంశాలపై ప్రధాని సమీక్ష చేపట్టారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కరోనా థర్డ్ వేవ్ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. "కోవిడ్ నివారణలో రాష్ట్రానికి అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు. రాష్ట్ర విభజన వల్ల వైద్యపరంగా మౌలిక సదుపాయాల సమస్యను ఎదుర్కొన్నాం. అత్యాధునిక వైద్య సదుపాయాలు రాష్ట్రంలో లేవు. రాష్ట్ర విభజన వల్ల హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు ఏపీలో లేవు. అయినా సరే కోవిడ్‌ను ఎదుర్కోవడంలో చెప్పుకోదగ్గ పనితీరు కనబరిచాం" అన్నారు. "రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్న గ్రామ, వార్డు సచివాలయాలు కరోనా వైరస్ విస్తరణను అడ్డుకోవడంలో సమర్థవంతంగా పనిచేశాయి. ఇప్పటివరకు 12 సార్లు ఇంటింటికీ ఫీవర్ సర్వే చేశాం. లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, ఫోకస్‌గా టెస్టులు చేశాం. దీనివల్ల కోవిడ్ విస్తరణను అడ్డుకోగలిగాం. వ్యాక్సినేషన్ అనేది కోవిడ్‌కు సరైన పరిష్కారం" అని సీఎం జగన్ తెలిపారు.కాగా రాష్ట్రానికి 1,68,46,210 వ్యాక్సిన్ డోసులు వచ్చాయి. వీటితో 1,76,70,642 మందికి వ్యాక్సిన్లు ఇచ్చాం. వ్యాక్సినేషన్‌లో మంచి విధానాల వల్ల ఇచ్చినదానికన్నా ఎక్కువ మందికి వేయగలిగాం. జూలై నెలలో 53,14,740 వ్యాక్సిన్లు మాత్రమే రాష్ట్రానికి కేటాయించారు. జూలై నెలలో ప్రైవేటు ఆస్పత్రులకు 17,71,580 వ్యాక్సిన్లను కేటాయించారు. కాని క్షేత్రస్థాయిలో చూస్తే వారికి కేటాయించిన వ్యాక్సిన్లను పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నారు. జూన్ నెలలో ప్రైవేటు ఆస్పత్రుల ద్వారా వ్యాక్సినేషన్ చేయించుకున్న వారి సంఖ్య కేవలం 4,20,209 మాత్రమే. ప్రైవేటు ఆస్పత్రుల్లో వినియోగించకుండా ఉండిపోయిన స్టాకు కోటాను తిరిగి రాష్ట్రానికి కేటాయించాలని కోరుతున్నాం. రాష్ట్రం మరింత వేగంగా వ్యాక్సిన్లు ఇవ్వడానికి ఇది దోహదపడుతుంది. కోవిడ్ నివారణలో మీ సలహాలు, సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు సాగుతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని, హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, డీజీపీ గౌతం సవాంగ్, ఇంటెలిజెన్స్ చీఫ్ కె వి రాజేంద్రనాథ్ రెడ్డి, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎం టీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనిజిమెంట్ అండ్ వాక్సినేషన్) ఎం రవిచంద్ర, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌ను ఆహ్వానిస్తున్నాం: సజ్జల

అమరావతి: కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌ను ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, న్యాయం తమ పక్కనే ఉందని.. విభజన సమయంలోనే బోర్డుల పరిధిని నిర్ణయించి ఉంటే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తయ్యేది కాదన్నారు.విద్యుత్ ఉత్పత్తి కోసం నీళ్లను అడ్డగోలుగా వదిలేశారని.. తెలంగాణ ప్రభుత్వం ఏపీ ప్రయోజనాలకు గండి కొట్టిందని మండిపడ్డారు. తెలంగాణ దూకుడుగా ఉన్నా సంయమనం పాటించామన్నారు. సీఎం జగన్ రాజ్యాంగబద్ధంగా ఒత్తిడితెచ్చి విజయం సాధించారని అన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. " గెజిట్ నోటిఫికేషన్‌లో కొన్ని మార్చాల్సిన విషయాలున్నాయి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై టీడీపీ అపోహలు సృష్టిస్తోంది. రాయలసీమకు సంబంధించి చంద్రబాబు వైఖరేంటి?. నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయం చేయాల్సి ఉంది. మహిళలకు 50శాతం ఇస్తున్నాం.. కసరత్తులో కొంత ఆలస్యం అయ్యింది. రేపు ఉదయం ప్రకటిస్తాం. విశాఖ స్టీల్స్ విషయంలో నిజాయితీతో పోరాటం చేస్తున్నాం" అని అన్నారు.



**తెలుగు రాష్ట్రాల మధ్య ఇక జల వివాదాలు ఉండవు..**

గెజిట్‌తో చాలా సమస్యలకు పరిష్కారం లభించిందని ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఇక జల వివాదాలు ఉండవన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య భేదాభిప్రాయాలు ఉండకూడదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రైతులెవరూ ఇబ్బంది పడకూడదని.. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవడమే తమ కర్తవ్యమని ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు.

## నోటిఫికేషన్ ఏపీ హక్కులను కాపాడుతుంది: శ్యామలరావు

**ఏపీలోకి కొన్ని ప్రాజెక్టులను బోర్డు పరిధిలోకి తీసుకురావడం అనవసరం**



అమరావతి: కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధిని ఖరారు చేస్తూ కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడుతుందన్నారు ఏపీ జల వనరుల శాఖ కార్యదర్శి శ్యామలరావు. అయితే నోటిఫికేషన్‌లో కొన్ని తప్పిదాలున్నాయని.. వాటిని సరిచేయమని కేంద్రాన్ని కోరతామన్నారు. కేఆర్ఎంబీ కార్యాలయాన్ని ఏపీలోనే ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉందని శ్యామలరావు గుర్తు చేశారు. ఏపీలోని కొన్ని ప్రాజెక్టులను బోర్డు పరిధిలోకి తీసుకురావడం అనవసరం అన్నారు శ్యామలరావు. ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేశాక.. ఎలా వినియోగించుకోవాలనేది దిగువ రాష్ట్రంగా ఏపీకున్న హక్కన్నారు శ్యామలరావు. దిగువనున్న ఏపీలో ప్రాజెక్టులు, కాల్వలు బోర్డు పర్యవేక్షణలో ఉంటే పంటలు దెబ్బతింటాయని తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల అంశం చాలా సున్నితమైనదని.. దాన్ని నోటిఫై చేస్తే ఒక లాభం.. చేయకుంటే మరో లాభం అన్నారు శ్యామలరావు.



## రానున్న వంద రోజులు కీలకం.. కరోనా థర్డ్ వేవ్‌పై కేంద్రం

న్యూఢిల్లీ: దేశంలో కరోనా థర్డ్ వేవ్ ప్రారంభమైందా లేదా అన్నది తెలుసుకునేందుకు రానున్న వంద రోజులు కీలకమని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రపంచమంతా కరోనా థర్డ్ వేవ్ వైపు మళ్లుతున్నదని, కొన్ని దేశాల్లో పరిస్థితి దారుణ స్థితికి చేరిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) గురువారం చేసిన హెచ్చరికను తేలికగా తీసుకోవడం లేదని చెప్పింది. కరోనా థర్డ్ వేవ్‌ను ఎదుర్కొనేందుకు అన్ని అవకాశాలను పరిశీలించాలని ప్రధాని మోదీ తమకు చెప్పినట్లు నీతి ఆయోగ్ (ఆరోగ్యం) సభ్యుడు డాక్టర్ వీకే పాల్ తెలిపారు. మన జనాభాకు ఇంకా కరోనా ముప్పు తొలగలేదని, సహజ హెర్డ్ ఇమ్యూనిటీకి మనం ఇంకా చేరలేదని చెప్పారు. అందుకే నిరంతర వ్యాక్సినేషన్‌పై దృష్టిపెట్టినట్లు వెల్లడించారు.

కరోనా థర్డ్ వేవ్, ఫోర్త్ వేవ్ అన్నది ముఖ్యం కాదని వైరస్ వ్యాప్తి తీవ్రత ముఖ్యమని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి లావ్ అగర్వాల్ తెలిపారు. కరోనా పరిస్థితిని మనం ఎలా నిర్వహించగలుగుతున్నాం అన్న దానిపై వేవ్స్ ఆధారపడి ఉంటాయని చెప్పారు. ఆంక్షల సడలింపు నేపథ్యంలో మాస్కులను ధరించడంపట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. దేశంలోని 47 జిల్లాల్లో కరోనా పాజిటివ్ రేటు పది శాతానికిపైగా ఉన్నదని ఆయన వెల్లడించారు.

## విపక్ష నేతలతో.. కేంద్ర మంత్రుల సంప్రదింపులు



న్యూఢిల్లీ : ఈ నెల 19 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. దానికి సంబంధించిన కసరత్తును ప్రారంభించింది. సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని విధాలా కృషి చేస్తోంది. ఈ పనిని ఇద్దరు కేంద్ర మంత్రులకు అప్పగించినట్లు తెలుస్తోంది. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి, రాజ్యసభలో అధికార పక్షనేత పీయూశ్ గోయల్, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఈ వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఇందులో భాగంగా వీరిద్దరూ విపక్ష నేతలతో భేటీ అవుతున్నారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరుతున్నారు. కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో భేటీ అయ్యారు. చైనా సరిహద్దుల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను సవివరంగా వారికి వివరించారు. చైనా విషయంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తరుచుగా కేంద్రంపై విమర్శలకు దిగుతున్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార పక్షాన్ని వివిధ అంశాలపై ఇరుకున పెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. దీనిని గ్రహించిన అధికార పక్షం బీజేపీ, అన్ని పార్టీలతో సత్సంబంధాలున్న నేతలను రంగంలోకి దింపుతోంది. రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్ష నేతలతో భేటీ కావడం ఇందులో భాగమేనని ఢిల్లీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు కేంద్ర మంత్రి, రాజ్యసభలో అధికార పక్ష నేత పీయూశ్ గోయల్ కూడా విపక్ష నేతలతో సంప్రదింపులు జరిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మరో సీనియర్ నేత ఆనంద్ శర్మతో పాటు ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో కూడా సంప్రదింపులు జరిపారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగాలని విజ్ఞప్తి చేశారు.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# అగ్రవర్ణ పేదలకు అండగా జగనన్న ప్రభుత్వం

### 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం: శ్రీ మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రకటిస్తూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఈబీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ 33వ డివిజన్ శివాజీకేఫ్ సెంటర్ లో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సముచిత నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలోని అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని వెల్లడించారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యువతకు విద్య, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. తాజాగా అగ్రవర్ణంలోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు మరోసారి బంగారు బాటలు వేయడమైనదన్నారు. దీని ద్వారా వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నట్లు చెప్పుకొచ్చారు.

చంద్రబాబు తీరుతోనే గందరగోళం

తెలుగు ప్రజల్ని మోసం చేయడంలో చంద్రబాబు ఉద్ధండులని మల్లాది విష్ణు గారు అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం 2019లో విధాన నిర్ణయం తీసుకున్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్షనేత చంద్రబాబు రాజకీయ దురుద్దేశాలతో వ్యవహరించారని మండిపడ్డారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేటాయించిన 10 శాతం కోటాను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా విభజించారన్నారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం రిజర్వేషన్ల స్ఫూర్తిని నాడు చంద్రబాబు దెబ్బతీశారన్నారు. చంద్రబాబు నిర్వాకంతో ఆర్థికంగా వెనుబడిన అగ్రకులాలు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.

ఈడబ్ల్యూఎస్ కోటాపై జగనన్న చిత్తశుద్ధి

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుపై ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకువెళ్లారని మల్లాది విష్ణు గారు అన్నారు. ఈ అంశంపై గత కొంతకాలంగా వివిధ వర్గాల నుంచి వస్తున్న విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. న్యాయ నిపుణులతో చర్చించి వివాదాలకు తావులేని రీతిలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించారన్నారు. అందులో భాగంగా మొదట విద్యావకాశాల్లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019 జూలై 27న ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దీనిపై మరింత కసరత్తు చేసిన అనంతరం సమగ్రంగా విధివిధానాలను నిర్ణయిస్తూ తాజాగా జీవో నెం.66 జారీ చేయడం జరిగిందన్నారు. ఈ రిజర్వేషన్ల కోటాలో మహిళలకు మూడోవంతు కోటా వర్తింపచేయడం శుభపరిణామమన్నారు. మరోవైపు కేంద్రం విధించిన పరిమితులు అన్నీ తొలగించి.. కేవలం రూ. 8 లక్షల్లోపు కుటుంబ వార్షికాదాయం మాత్రమే ఉండాలని జీవో ఇస్తే.. దానిపై కూడా గందరగోళం సృష్టించాలని తెలుగుదేశం నాయకులు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.

నవంబర్ లో వైఎస్సార్ ఈబీసీ నేస్తం

ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదల కోసం 'వైఎస్సార్ ఈబీసీ నేస్తం' పేరిట నవంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం మరో పథకాన్ని ప్రారంభించనున్నట్లు మల్లాది విష్ణు గారు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్ నేస్తం పథకం తరహాలోనే.. ఈబీసీ నేస్తం పేరుతో అగ్రవర్ణ పేద మహిళలకు చేయూతనందించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా.. 45 – 60 ఏళ్లలోపు వయసున్న వారికి ఏడాదికి రూ.15 వేల చొప్పున మూడేళ్ల పాటు రూ.45 వేలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలను అర్హులైన అగ్రవర్ణ పేదలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీ శర్వాణి మూర్తి, శ్రీమతి పెనుమత్స శిరీష, స్థానిక నాయకులు రామలింగమూర్తి, రంగబాబు, మైలవరపు రాము, కమ్మిలి రత్న, గోపాలకృష్ణ, ధూపాటి శ్రీదేవి, ఓ.రాజశేఖర్, కూనపులి ఫణి, చాంద్ శర్మ, వై.సుధీర్ బాబు పాల్గొనడం జరిగింది.

## ఫ్రంట్‌లైన్ వర్కర్స్ వ్యాక్సినేషన్ వేసుకోండి - ఘంటశాల వైద్యాధికారిణి డా. వి. హిమబిందు



**ఘంటశాల, ప్రజాపాలన:** మండలంలో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ వర్కర్స్ అయిన ఉపాధ్యాయులు తదితరులు వ్యాక్సినేషన్ వేసుకోవాలనీ డా. వి. హిమబిందు అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.హిమబిందు మాట్లాడుతూ ఇప్పటికే మెదటి విడత వ్యాక్సినేషన్ 98 శాతం పూర్తి అయ్యిందనీ, అలాగే శుక్రవారం 122 డోసులు కోవైషీల్డ్ వ్యాక్సిన్ రాగా, 71 డోసులు పుచ్చగడ్డలో వ్యాక్సినేషన్ చేయటం జరిగిందనీ, మిగతావి ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కు తదితరులకు వేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్మాసిస్ట్ కృష్ణా, ఏ.యన్.యం. రాణి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆషాడ మాసం తొలి శుక్రవారం అమ్మవారి దేవాలయం లో ప్రత్యేక పూజలు



ఒంగోలు కల్చరల్ జులై 16 (ప్రజా పాలన) శీ ప్లవ నామ సంవత్సరం ఆషాడ మాసం, మొదటి శుక్రవారం ఒంగోలు నగరం లో పలు అమ్మవారి దేవాలయం లో ప్రాతఃకాలమున అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.కేశవస్వామి పేట లో శ్రీ విజయ దుర్గ అమ్మవారి కి, గద్దలగుంట లోని శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారికి, బాలాజీ రావు పేట లోని శ్రీ కనక దుర్గ అమ్మ వారికి, సమతా నగర్ లో దుర్గ అమ్మవారికి, ఆలయాల్లో ఉన్న శ్రీచక్రానికి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అర్చక స్వాములు అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజలో పాల్గొన్న మహిళా భక్తుల చేత, లలితా సహస్రనామం, దుర్గా అష్టోత్తర కుంకుమ పూజ మహిళా భక్తులు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తుల చేత ఆలయ నిర్వాహకులు కొవిడ్ నిబంధనలుసామాజిక దూరాన్ని పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చినగంజాం(ఒంగోలు) : రైతుల సంక్షేమం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క రైతు అలాగే మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు అన్నారు. చిన్నగంజాం మండలం పల్లెపాలెం గ్రామంలో , సర్పంచ్ ఎస్ మణి అధ్యక్షతన, డాక్టర్ వైయస్సార్ రైతు చైతన్య యాత్రలు రైతు భరోసా కేంద్రం ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి బి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, పశువులకు సాధారణంగా వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, పశు పోషకులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీములు, పశువులకు వేసే కమ్మలు, అలాగే పశుగ్రాసాన్ని పెంచే విధానాలు, రైతులకు వివరించారు. మత్స్య శాఖ అభివృద్ధి అధికారి లక్ష్మీ నాయక్ మాట్లాడుతూ, బోట్స్ రిజర్వేషన్ విధానము, కలర్ కోడింగ్, మత్స్యకారులకు ఉపయోగకరమైన వివిధ సంక్షేమ పథకాలు, మత్స్య శాఖ సొసైటీ యొక్క ఆవశ్యకత తెలియజేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకార కుటుంబాలకు అందే ఎక్స్ గురించి గురించి వివరించారు.అగ్రికల్చర్ అసిస్టెంట్ మాట్లాడుతూ, గ్రామంలో రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని, వేసిన పంటల వివరాలు నమోదు చేయించుకోవాలని, పంటల వివరాలు నమోదు చేయించుకోవడం వల్ల వచ్చే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి బి. కిరణ్ కుమార్, ఎఫ్.డి.వో.లక్ష్మీ నాయక్, గ్రామ సర్పంచ్ ఎస్. మణి, ఫిషరీస్ అసిస్టెంట్ పుల్లారావు, ఏహెచ్ఎ సిహెచ్.కోటేశ్వరరావు, వివిఎ పి.విష్ణుమూర్తి తదితర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పాలు.. అంగట్లో..., అధికారుల దాడిలో పట్టుబడ్డ 450 ప్యాకెట్లు



చీరాల(ఒంగోలు) : అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణు లకు, బాలింతలకు అందించాల్సిన పాలు అంగట్లో విక్రయిస్తున్నారు. దాదాపు సంవత్సరం నుంచి ఈ వ్యవహారం నడుస్తున్నట్లు అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే 180 ఎంఎల్ పాలప్యాకెట్లు, స్థానిక తహసీల్దార్ కార్యాలయంసమీపంలో, మార్కెట్‌సెంటర్‌లో ఓ షాప్లో విక్రయిస్తున్నారు. అందిన సమాచారం మేరకు తహసీల్దార్ మహ్మద్‌హుస్సేనుతో పాటు, మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరరావు, డీఎస్పీ శ్రీకాంత్, సీఐ రాజమోహన్ ఆ దుకాణంపై దాడిచేశారు. విక్రయానికి సిద్ధంగా ఉంచిన 15 బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. దుకాణం నిర్వాహకుడు మోహనరావును, పాలప్యాకెట్లు సరఫరా చేసిన పాపరాజుతోటకు చెందిన, ఒక అంగన్వాడీ టీచర్ భర్త గంగాధర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు సంబంధించిన సమాచారాన్ని తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్, ఆర్డీఓ ప్రభాకరరెడ్డికి తెలిపారు.ఆ గత నాలుగు నెలలుగా తమకు లీటరు, అరలీటరు ప్యాకెట్లు మాత్రమే సరఫరా అవుతున్నాయని, అవి తమవి కాదని, ప్యాకెట్లను చూసి సీడీపీవో నాగమణి తెలిపారు. స్థానిక మార్కెట్ సెంటర్లోని దుకాణంలో విక్రయిస్తున్న మోహనరావును పోలీసులు తమదైన శైలిలో విచారించారు. ఈ పాల ప్యాకెట్లను గంగాధర్ అనే వ్యక్తి తనకు ఒక్కో ప్యాకెట్ రూ.5లకు విక్రయిస్తారని, తాను కొంత లాభం చూచుకుని విక్రయిస్తుంటానని తెలిపాడు. ఈ వ్యవహారం సుమారు సంవత్సరం నుంచి జరుగుతుందని తెలిపాడు.ఈ ప్యాకెట్లు ఈపురుపాలెంకు చెందినవిగా అనుమానిస్తున్నారు. వాస్తవానికి పాలప్యాకెట్లపై ఉండే బార్‌కోడ్ ద్వారా పరిశీలన జరిపితే అవి ఏ అంగన్‌వాడీ కేంద్రానికి చెందినవని తెలుస్తుంది. విచారణ నిమిత్తం శుక్రవారం పలు అంగన్వాడీ కేంద్రాల సిబ్బందిని, చీరాల వన్టౌన్ పోలీస్ స్టేషన్ కి పిలిపించారు. చీరాల డిఎస్పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. జిల్లా అధికారులు కూడా చీరాల వచ్చారు.పూర్తి విచారణ తరువాత వాస్తవాలు మొత్తం వెలుగుచూసే అవకాశం ఉంది.

## నో మాస్క్-నో ఎంట్రీ బోర్డులను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలి - మునిసిపల్ కమీషనర్ మల్లేశ్వరావు



చీరాల(ఒంగోలు) : నో మాస్క్-నో ఎంట్రీ బోర్డులను, ఫ్లెక్సీలను ఏర్పాటుచేసుకోవాలని, షాప్స్ యజమానులకు మునిసిపల్ కమీషనర్ మల్లేశ్వరావు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, చీరాల పురపాలక సంఘం నందు కోవిడ్ –19 నియంత్రణకు గాను, చైర్ పర్సన్ జంజనం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, వివిధ కిరాణా, ఫాన్సీ, వెజిటబుల్ మార్కెట్, పండ్ల షాప్ వారు, హొటల్స్ చికెన్,మటన్ షాప్స్ వారితో, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు,సీనియర్ సిటిజన్స్ మొదలగువారితో కోవిడ్ –19, 3వ వేవ్ గురించి సమావేశం నిర్వహించారు. పబ్లిక్ రద్దీ ఎక్కువగాఉండే ప్రదేశాలు యొక్క వివరాలుసేకరించి, సదరు ఏరియాలలో మునిసిపల్ మరియు ఇతర శాఖ ప్రతినిధులతో, సిబ్బంది పర్యవేక్షణకు ఆదేశాలు జారీచేశారు.ఇందుమూలంగా సోషల్ డిస్టెన్స్ పాటించని, మాస్కులు ధరించని, కోవిడ్ నియమాలను పాటించని, షాప్స్ యజమానులపై పట్టణపరిధిలో 500 రూపాయలు, వినియోగదారులపై 100 రూపాయలు అపరాధ రుసుము విధించబడునని, ప్రతి ఒక్క షాప్ వద్ద నో మాస్క్-నో ఎంట్రీ బోర్డులను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవలసిందిగా తెలియచేశారు.సమావేశంలో మునిసిపల్ కమీషనర్ మల్లేశ్వరావు, డి ఇ .ఏసయ్య, టీపీవో శ్రీనివాసులు , 2 టౌన్ సీఐ విజయ్ కుమార్, మునిసిపల్ సిబ్బంది, మొదలగువారు పాల్గొన్నారు.

## ఆల్ సెక్ టెక్నాలజీస్ కు 46 మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక



చీరాల(ఒంగోలు) : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ ఆల్ సెక్ టెక్నాలజీస్ కంపెనీకు, 46 మంది విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా.రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు.గత సం.కాలముగా కరోనా కారణముగా కార్పోరేట్ కంపెనీల వారు కళాశాలలను సందర్శించి ప్రాంగణ ఎంపికలను నిర్వహించటం ఇబ్బందికరముగా మారిన సందర్భముగా, ఇటీవల ఆల్‌సెక్ టెక్నాలజీస్ కంపెనీవారు వర్చువల్‌పద్ధతి ద్వారా, నిర్వహించిన ఆన్ క్యాంపస్ ప్రాంగణఎంపికలలో, కళాశాలలో బి.టెక్ ఆఖరి సం.చదువుతున్న కంప్యూటర్‌సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి.యస్.ఇ) చెందిన 18గురు ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్స్ విభాగానికి చెందిన 22మంది విద్యార్థులు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 6 గురు విద్యార్థులు ఎంపికయ్యారని, ప్రిన్సిపాల్ మొయిద.వేణుగోపాలరావు తెలిపారు. ఈ ప్రాంగణఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సం.నకు రు.1.44 లక్షల వేతనము,ఇతర అలవెన్సులు ఇస్తారని, కళాశాల శిక్షణమరియుఉపాధి విభాగఅధికారి యన్. పూర్ణచంద్రరావు తెలిపారు. ఆల్ సెక్ టెక్నాలజీస్ కంపెనీ ఆన్ క్యాంపస్ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సి.యస్. ఇ ఇన్ చార్జి విభాగాధిపతి డా. వై.సౌజన్య కుమారి, ఇ.సి.ఇ.విభాగాధిపతి డా.కె.జగదీష్ బాబు, ఇ.ఇ.ఇ విభాగాధిపతి డా.ఎ.పూర్ణ చంద్ర రావు,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ప్రజా సంక్షేమం కోరే విషయంలో తండ్రి వైయస్‌ను మించిన, తనయుడు వైయస్.జగన్

చీరాల(ఒంగోలు) : ప్రజా సంక్షేమం కోరే విషయంలో తండ్రి వైయస్ రాజశేఖర రెడ్డిని మించి, తండ్రి ఆశయాల సాధనకు, తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ తండ్రి బాటలో, అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటం ప్రశంసనీయమని వాసవి పరివార్ ఇంటర్నేషనల్ రాష్ట్ర విభాగం గౌరవ అధ్యక్షులు ప్రత్తి.వెంకటసుబ్బారావు అన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు(ఈ.డబ్ల్యూ.ఎస్)10 శాతం రిజర్వేషన్ అమలుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల, వాసవి పరివార్ ఇంటర్నేషనల్ రాష్ట్రవిభాగం గౌరవఅధ్యక్షులు పెట్టి వెంకట సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. వాసవి పరివార్ ప్రకాశం జిల్లా విభాగ సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆర్యవైశ్యులకు ఊరటనిచ్చే విధంగా తీసుకున్న నిర్ణయం పట్ల, ఆర్యవైశ్యుల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్, తండ్రి బాటలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటం ప్రశంసనీయమన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల వారు, ఆంధ్రప్రదేశ్లో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆసక్తి చూపడం దీనికి నిదర్శనమన్నారు. ఆదాయ పరిమితిని 8 లక్షలకు పెంచటం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. రాజకీయంగా ఆర్యవైశ్యులు వెనకబడి ఉన్నా, విద్యాభివృద్ధికి, వ్యాపారాభివృద్ధికి, కష్టమో నష్టమో, తప్పనిసరిగా ఆదాయం పన్ను కట్టే, మధ్యతరగతి ఆర్యవైశ్యులకు, ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం ఊరట కల్పించిందని, దీనికి అనుగుణంగా ఉద్యోగావకాశాలు, విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల, వాసవి పరివార్ సభ్యులు తొలుత హర్షం వ్యక్తం చేసి, అనంతరం ముఖ్యమంత్రి జగన్‌కు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విభాగం అధ్యక్షులు వంకా శ్రీనివాసరావు, కార్యదర్శి గొడవర్తి రామకృష్ణ, కోశాధికారి ఊటుకూరి కోటిస్వామిగుప్తా, సభ్యులు కోడూరి తరుణ్‌కుమార్, ఊటుకూరి.లక్ష్మణస్వామి, ప్రత్తి.శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## మర్యాద పూర్వక కలయిక



గుడివాడ,ప్రజాపాలన :రాష్ట్ర పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు (నాని)ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన కృష్ణాజిల్లా నూతన ఎస్.పి సిద్ధార్థ కౌశల్ ఐపీఎస్

## ఏపీపీఎస్సీలో అన్ని పోస్టులకు ఒకే పరీక్ష

అమరావతి : గ్రూప్ 1 మినహాయించి మిగిలిన ఏ నోటిఫికేషన్‌కూ ఇకపై ప్రిలిమ్స్ ఉండదని ఏపీపీఎస్సీ సభ్యుడు షేక్ సలాంబాబు తెలిపారు. ఇకపై ఏపీపీఎస్సీ నియామకాలకు ఒకే పరీక్ష నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తికి ఏడాది, ఆ పైన సమయం పడుతోందని, త్వరగా పోస్టులు భర్తీ కోసం ప్రిలిమ్స్ రద్దు చేయాలని నిర్ణయించామన్నారు. ఇకపై వచ్చే నోటిఫికేషన్లకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఏడాదిన్నర కాలంలో 32 నోటిఫికేషన్లకు సంబంధించి నియామక ప్రక్రియను దాదాపు పూర్తి చేశామని చెప్పారు.కోర్టు పరిధిలో ఉన్నందున పాలిటెక్నిక్ లెక్చరర్లు, గ్రూప్ 1 నియామకాలు పూర్తి చేయలేకపోయామన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. “ గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటి వరకు 1180 ఖాళీ పోస్టులను మేము గుర్తించాం. వీటిలో గ్రూప్ 1,2 సహా పలు విభాగాల్లో పోస్టులు ఉన్నాయి. పోస్టులు పెంచి ఆగస్టులో గ్రూప్స్ సహా పలు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తాం. ఆగస్టులో నోటిఫికేషన్ ప్రకటించే నాటికి ఎన్ని ఖాళీలు వస్తే అన్ని పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేస్తాం.వచ్చే ఆగస్టులో చెప్పుకోదగ్గ రీతిలో పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇస్తాం. అభ్యర్థుల వయోపరిమితిని 47ఏళ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని నిరుద్యోగులు కోరుతున్నారు. ఇప్పటి వరకు వచ్చిన వినతులను పరిశీలించాలని ప్రభుత్వానికి పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వయో పరిమితి పెంపుపై నిర్ణయం తీసుకుంటాం. ఇకపై 3-4 నెలల్లో ఉద్యోగాల నియామక ప్రక్రియను పూర్తి చేస్తాం. ఉద్యోగాల సాధన కోసం విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి యత్నించిన వారిపై కేసులు ఎత్తివేయాలని నిర్ణయించాం. నిరుద్యోగులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వానికి లేఖ రాస్తాం. నిరుద్యోగుల భవిష్యత్తుకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకే కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటున్నాం” అని అన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి:కాంగ్రెస్

జగ్గయ్యపేట17జులై(ప్రజాపాలన)ప్రజలు ఓట్లు వేసి నందుకు పెట్రో,డీజిల్,గ్యాస్ మరియు నిత్యావసర వస్తువులు ధరలు అడ్డు అదుపులేకుండా పెంచుకుంటూపోతూ ప్రజలను దగా చేస్తూ ధరలు పెంచి నడ్డి విరుస్తు ప్రజల సొమ్మును ఈ కేంద్ర %ఉ% రాష్ట్ర ప్రభుత్వా లు దోచుకు తింటున్నాయి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మరియు జగ్గయ్యపేట నియో జకవర్గ ఇన్ చార్జ్ కర్నాటి అప్పారావులు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో జరిగిన నిరసన కార్య క్ర మంలో పాల్గొని మాట్లాడారుధరలు పెంచి భారం వెూ పుతున్న ప్రభుత్వాలు అవసరమా?డీసీసీ అధ్యక్షు డు:- బొర్రాకిరణ్,తమను ఉద్ధరిస్తారని ఆశతో ఓట్లు వేసి గెలిపిస్తే ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తు న్న ప్రభుత్వాలు మనకు అవసరమా అని కాంగ్రెస్ పా ర్టీ విజవాడ పార్లమెంట్ రురల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ ప్రశ్నించారు.ఈ రోజు ఏఐసీసీ %ఉ% పీసీసీ అధ్య క్షుడు ఎస్.శైలజానాథ్ పిలుపు మేరకు పెరిగిన ని త్యావసర సరుకుల, డీజిల్,పెట్రోల్,వంట గ్యాస్ ధరలకు నిరసనగా “ఇన్ చార్జ్ కర్నాటి అప్పారావు “ ఆ ద్వర్యంలో పట్టణం పురవీధుల గుండా రిక్షా %ఉ% సైకిల్ ల ర్యాలీ నిర్వహించి నిరసన తెలియచేసి అనంత రం ,పెట్రోల్ బంకుల వద్ద పేదలపై భారాలు వెూపుతు న్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిం చారు,ఈ సంధర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ. కరో న లాంటి విపత్కర పరిస్థితుల్లో వ్యవస్థలు కుంటుప డి,పరిశ్రమలు మూతపడి చేసేందుకు పనిలేక చేతిలో చిల్లిగవ్వ లేక ప్రజలు అల్లాడుతుంటే ‘మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన’ ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల నుండి ప్రతీ వస్తువు పై ధరలు పెంచి పెను భారాన్ని మోపుతుందని విమర్శించారు. ప్రధాని మో డీ దేశ ప్రదానిగా కాకుండా ఒక రాష్ట్రానికే ప్రధానిగా వ్యవహరిస్తు తమ ఆర్థిక మిత్రుల ప్ర యోజనాల కో సం దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించా రు. ధరలు పెంచి ప్రజలను దగా చేస్తున్న ప్రభు త్వాని కి పాలించే హక్కు లేదని అన్నారు..ప్రశ్నించాలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్రెడ్డి మరియు ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు కేంద్రం పై నోరువెూదపక పోవటం మన దురదృష్టం అన్నారు. ప్ర జలందరు యూపీఏ లోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ను,ప్రస్తుత బీజేపీ పాలనను బేరీజు వేసుకుని రాబో యే కాలంలో మాయ మాటలతో అధికారంలోకి వ చ్చిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపు ని చ్చారు.రాబోయే పార్లమెంట్ సుమావేశాలలో మాజీ ఏఐసీసీ అధ్యక్షులు పెట్రో. డీజిల్,గ్యాస్ మరియు ని త్యావసర వస్తువుల అధిక దరల పై ప్రభుత్వాని ని లదీసి ధరలు తగ్గించె అందుకు కృషి చేస్తారని,దేశ ప్రజలు కు అండగా ఉంటారని అన్నారు,“ఈ సంధ ర్భంగా కర్నాటి అప్పారావు “ మాట్లాడుతూ మాయ మాటలు



చెప్పే ప్రధాని మోడీ మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి ధరలు పెంచి సామాన్యులపై భారంమోపటమేనాఅనిప్రశ్నించారు. అంతర్జాతీయంగా ఒక పక్క చమురు ధరలు తగ్గినా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గినా విపరీతంగా పెంచి దేశంలో రి కార్డులను తిరగరాస్తుందని విమర్శించారు. దీని ప్ర భావంతో రవాణా చార్జీలు పెరిగి,నిత్యావసర సరుకు ల ధరలు,వ్యవసాయ ఉత్పత్తుల మీద పడి ప్రజలు ,రైతులపై పెనుభారం పడుతుందని అన్నారు. ఇప్పటి కి అయినా అధికార వైస్సార్ ప్రతిపక్ష టీడీపీ లు మే ల్కొని ప్రజల తరుపున మాతో కలసి పోరాడాలని హి ట్నవు పలికారు,ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదరిశి పోతురాజు ఏసుదాస్, సీనియర్ పార్టీ నాయకులు రేపాల మోహనరావు, డీసీసీ అధికార ప్ర తినిధి దేవ రకొండ శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ దాచేపల్లి వీర భద్రరావు, బ్లాక్ వన్ ప్రెసిడెంట్ సన్నే రామారావు,బ్లాక్ 2 ప్రెసిడెంట్ కువ్మినేని నాగేశ్వరావు, వత్సవాయి మండల అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు , పెను గంచిప్రోలు మండల అధ్యక్షులు నలాజాల ధనుంజ య్ రావు, జగ్గయ్యపేట మండల అధ్యక్షులు యర్రా కుమార స్వామి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక ప్ర భాకర్, %ం౧% ఖాజా తదితరులు పాల్గొన్నారు

## రూ. 1.50 లక్షలతో కమ్యూనిటీ హాలు మరమ్మత్తులు

### - గ్రామసర్పంచ్ గుత్తికొండ రామారావు



**ఘంటశాల, ప్రజాపాలన:** మండల పరిదిలోని చినకళ్ళేపల్లి గ్రామంలో శిధిలావస్థకు చేరిన కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు గ్రామస్థుల సహకారంతో రూ. 1.50 లక్షలతో చేయిస్తున్నట్లు గ్రామసర్పంచ్ గుత్తికొండ రామారావు (రాము) అన్నారు. శుక్రవారం కమ్యూనిటీహాల్ మరమ్మత్తులకు టెంకాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు యం.పి.గా ఉన్నప్పుడు ఆయన నిధుల నుంచి కట్టించిన ఈ కమ్యూనిటీ హాల్ పూర్తిగా పాడవటంతో సొంత గడ్డ పై ఉన్న మమకారంతో విశ్రాంత చీఫ్ ఇంజీనీర్ పొదిలి ఆదిశేషు రూ. 85 వేలు ఆర్థిక సాయంతోనూ, అలాగే గ్రామస్థులు రూ. 30 వేలు, గ్రామంలోని దాతలు విశ్రాంత ఉపాధ్యాయులు జి. గాబ్రియేలు రూ. 10 వేలు, గుత్తికొండ లీలా రూ. 10 వేలు, కొమ్ముకూరి సురేష్ రూ. 5 వేలు, గొల్లపల్లి అమృతరావు రూ. 5 వేలు, కొడాలి మాధవరావు జ్ఞాపకార్థం మాజా సర్పంచ్ కొడాలి రత్నకుమారి రూ 5 వేలు, అలాగే గ్రామస్థులు రూ. 30 వేలు సహకారంతో మరమ్మత్తులు చేయించటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విశ్రాంత చీఫ్ ఇంజనీర్ పొదిలి ఆదిశేషుకు, దాతలు, గ్రామస్థులకు గ్రామపంచాయితీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ. వెంకటేశ్వరరావు, గుత్తికొండ సుబ్బారావు, సందోలు సత్యం, బి.జాన్సన్, జి. రమేష్, బి. బాలకోటి, సి.హెచ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయని ప్రాంచీనాకు నివాళులు అర్పిస్తున్న ఏ.పి.టి.ఎఫ్. రాష్ట్ర సంఘం



**ఘంటశాల, ప్రజాపాలన:** ఘంటశాల మండలంలో వి. రుద్రవరం సి.యస్.ఐ. పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మెడబలిమి ప్రాంచీన ఇటీవల కరోనాతో ఆకాల మరణం చెందటం దురదృష్టకరమనీ ఏ.పి.టి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. పాండురంగవరప్రసాదరావు శుక్రవారం విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కరోనాతో మరణించిన ఉపాధ్యాయుల కుటుంభాల పరామర్శయాత్రలో బాగంగా ఉపాధ్యాయని ప్రాంచీన కుటుంభాన్ని పరమర్శించటం జరిగిందన్నారు. మరణించిన ఉపాధ్యాయులకు డెత్ బెనిఫిట్స్ త్వరిత గతిన అందేలా ఆధికారుల పై ఒత్తిడి తెస్తామనీ, సర్వీసులో ఉండి మరణించిన వారికి కారుణ్య నియామకం క్రింద వారి కుటుంభంలో ఉద్యోగం ఇప్పించటంలో పూర్తి సహకారం అందిస్తామనీ,ధైర్యాన్నికోల్పోకుండా నిబ్బరంగా ఉండాలనీ ఎ.పి.టి.ఎఫ్. నాయకులు కుటుంభసభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జి. వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కె. సీతారామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.వి.రామారావు, మండల నాయకులు శేషయ్య, లక్ష్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం


శనివారం 17, జులై 2021


## మహాప్రభో! మళ్లీ బాదుడా..?

'ఈ ప్రాంగణంలో అత్యంత ముఖ్యమైన అతిథి వినియోగదారే. అతను లేదా ఆమె మన మీద ఆధారపడి లేరు. మనమే వాళ్ళ మీద ఆధారపడి ఉన్నాం. వాళ్ళు మన పనికి అడ్డు కాదు. వాళ్ళే మన పనికి ఆధారం...' ఇలా సాగే ఓ సుదీర్ఘ సూక్తి జాతీయ బ్యాంకుల్లో మనకు ప్రముఖంగా కనిపిస్తుంది. మహాత్మా గాంధీ మొదలు ఇంగ్లిష్ వ్యాపారవేత్త ఎల్.ఎల్. బీన్ దాకా రకరకాల వ్యక్తుల పేర్ల మీద చలామణీ అయ్యే ఈ సూక్తిని ప్రచార పటాటోపానికి బ్యాంకుల్లో పెట్టడమేనా? లేక మన బ్యాంకింగ్ వ్యవస్థ నిజంగా కస్టమరే దేవుడని నమ్ముతోందా? అనేక సందర్భాల్లో బ్యాంకుల వ్యవహారశైలి మొదలు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఉత్తర్వుల దాకా అన్నీ చూసినప్పుడు ఆ అనుమానం రాక మానదు. బ్యాంకు ఏటీఎం లావాదేవీల ఛార్జీలను పెంచడానికి సమాయత్తమవుతూ ఆర్బీఐ ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులు చూసినప్పుడు మళ్ళీ అదే అనుమానం కలుగుతుంది. నెలవారీ ఉచిత లావాదేవీల పరిమితి ముగిశాక, చేసే ప్రతి లావాదేవీకీ చెల్లించాల్సిన ఛార్జీని రూ.20 నుంచి 21కి పెంచేందుకు ఆర్బీఐ వీలు కల్పించింది. అయిదు నెలల్లో వచ్చే జనవరి 1 నుంచి అమలులోకి వచ్చే అదనపు భారం బ్యాంకుల నుంచి కస్టమర్లకు దక్కే నూతన సంవత్సర కానుకన్న మాట. ఇక, ఒక బ్యాంకు మరో బ్యాంకుకు సేవలందించినందుకు గాను ఒక్కో లావాదేవీకి చెల్లించే ఇంటర్ ఛేంజ్ ఫీజును కూడా పెంచుకొనేందుకు ఆర్బీఐ కొత్త ఉత్తర్వు అనుమతించింది. ఈ ఇంటర్ ఛేంజ్ ఫీజు పెంపు ఈ ఆగస్టు 1 నుంచి అమలులోకి రానుంది. ఇది బ్యాంకుల మధ్య లావాదేవీల ఫీజుగా కనిపించినా, ఈ భారమూ చివరకు బడుగు వినియోగదారుడి మీదే పడుతుందనేది ఊహకు అందే విషయమే. ఛార్జీలు పెంచడానికి ఉత్సాహపడ్డ ఆర్బీఐ అదేమిటో కానీ, వినియోగదారులకు ఇచ్చే ఉచిత లావాదేవీల సంఖ్యను మాత్రం పెంచకపోవడం విషాదం. నిజానికి, రెండేళ్ళ క్రితం 2019 జూన్‌లో ఆర్బీఐ ఓ కమిటీ వేసింది. ఏటీఎం ఛార్జీలు, ఫీజులకు సంబంధించి సమీక్ష కోసం వేసిన ఆ కమిటీకి 'ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్' చీఫ్ ఎగ్జిక్యూటివ్ సారథి. ఆ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడీ కొత్త ఛార్జీలను ఆర్బీఐ ప్రవేశపెడుతోంది. బ్యాంకులు వాటిని అమలు చేయడమే మిగిలింది. ఈ పరిస్థితుల్లో మన దేశంలోని బ్యాంకుల ఏటీఎం వ్యవస్థను గమనిస్తే, ఎన్నో లోటుపాట్లు. ఈ ఏడాది మార్చి నాటికి దేశంలో అన్నీ కలిపి 2 లక్షల 13 వేల పైచిలుకు ఏటీఎంలున్నాయి. అలాగే, రకరకాల బ్యాంకుల వన్నీ కలిపితే దాదాపు 90 కోట్ల దాకా డెబిట్ కార్డులున్నాయి. నిరక్షరాస్యులకూ, టెక్నాలజీ ప్రావీణ్యం లేని గ్రామీణ ప్రాంతాల వారికీ, వీటి వల్ల ఎంత ప్రయోజనమన్నది వేరే చర్చ. అసలింతకీ దేశంలోని 130 కోట్ల పైగా జనాభాకూ, ఇన్ని కోట్ల డెబిట్ కార్డులకు ఈ ఏటిఎంలు ఏ పాటి? పైగా ఈ ఏటీఎంలలో సగానికి సగం పని చేయవన్నది కస్టమర్లకు నిత్యం అనుభవైకవేద్యం. పనిచేస్తున్న వాటిలోనూ నగదు అందుబాటులో ఉండేవి అంతంత మాత్రమే. కస్టమర్ల లావాదేవీ ఏ కారణం వల్ల మధ్యలో ఆగినా, ఆ సమస్యను తక్షణం పరిష్కరించే నాథుడూ ఉండరు. ఇలాంటి కథలు లాక్‌డౌన్ కాలంలో అనేకం. మరి, ఈ మాత్రపు ఏటీఎంలకే ఏర్పాటు, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్నాయంటూ ఛార్జీలను పెంచించాలనుకోవడం, వినియోగదారులపై మరింత భారం వేయాలనుకోవడం ఏమంత న్యాయం? ఆ మాటకొస్తే ఫిక్సెడ్ డిపాజిట్ల కన్నా మామూలు సేవింగ్స్ ఖాతాలకు బ్యాంకులు తక్కువ వడ్డీ ఇచ్చేదే%--% ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు విత్‌డ్రా చేసే హక్కు కస్టమర్లకు కల్పిస్తున్నందుకు! కానీ, 'ఏటీఎంలలో ఇన్ని లావాదేవీలే చేయాలి, ఎక్కువైతే ఫీజు చెల్లించాలి' అనడం ఒక రకంగా కస్టమర్ల హక్కుకు భంగం కలిగించడమే! పైపెచ్చు తడవకు ఒకసారి ఏటీఎం ఛార్జీలు పెంచడమూ సరికాదు. కస్టమర్లు బ్యాంకులకొచ్చి నిల్చొని, నగదు తీసుకొనే కన్నా, ఏటీఎం వినియోగించడం వల్ల ఖర్చు, శ్రమ తగ్గుతాయి. నేరుగా బ్యాంకు బ్రాంచ్‌కి వచ్చే కన్నా ఏటీఎంల వాడకం వల్ల అందులో పదోవంతు ఖర్చుకే పని అయిపోతుందని కూడా అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, ఏటీఎంల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన వేళ, దాన్ని భారం చేయడం హేతుబద్ధంగా తోచదు. కాబట్టి, ఆర్బీఐ ఈ ఉత్తర్వులపై పునరాలోచన చేయడం మంచిది. కరోనా కాలంలో అందరినీ డిజిటల్ చెల్లింపుల వైపు ప్రోత్సహిస్తున్నామంటున్న పాలకులు అందుకే ఈ పని చేపట్టారని అనుకోవడానికీ లేదు. డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడం మాటెలా ఉన్నా, కస్టమర్లు తమ డబ్బులు తాము బ్యాంకుల్లో నుంచి తీసుకోవాలన్నా కూడా మరింత ఫీజు బాదుడుతో వెంటపడడం సరైనది కాదు. దీనివల్ల చివరకు బ్యాంకులకే దెబ్బ తగిలే ప్రమాదం ఉంది. కస్టమర్లు బ్యాంకులను వదిలేసి, మొబైల్ ఫోన్ ఆపరేటర్ ద్వారా పేమెంట్ బ్యాంక్ ఖాతా తెరుచుకొనే వీలుంది. బ్యాంకు ఖాతాలోని అధిక భాగం నగదును ఎయిర్‌టెల్, జియో పేమెంట్స్ బ్యాంక్ లాంటి పలు పేమెంట్ బ్యాంకులకు మార్చేసుకోవచ్చు. చిన్న కస్టమర్లకూ, వ్యాపారులకూ తమకు అనువుగా భావించే ఈ పేమెంట్ బ్యాంకుల వల్ల వాళ్ళకు మెరుగైన వడ్డీ వస్తుంది. ఎప్పుడు, ఎలా కావాలంటే అలా నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇలాంటి పేమెంట్ బ్యాంకులు నడుపుతున్న ఫిన్‌టెక్ కంపెనీలకూ, మొబైల్ ఆపరేటర్లకూ వేలాది అవుట్‌లెట్లుంటాయి గనక కస్టమర్లకు నగదు లావాదేవీలు సులభం. వెరసి, బ్యాంకులకే నష్టం. దీంతో, కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్టు మారితే, బ్యాంకులు తమను తాము తప్ప మరెవరినీ నిందించలేవు. తస్మాత్ జాగ్రత్త!

# ఇరకాటంలో భారత్

2001 నుండి వరుసగా వచ్చిన భారత ప్రభుత్వాలన్నీ కూడా అమెరికా దురాక్రమణకు మద్దతిచ్చేలానే ఆఫ్ఘన్ విధానాన్ని అనుసరిస్తూ వచ్చాయి. ఆఫ్ఘన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల నిర్మాణాలకు కోట్లాది డాలర్లను ఖర్చు పెట్టడం ద్వారా జాతి నిర్మాణంలో సాయపడుతూ వస్తున్నాయి. పర్యవసానాల గురించి ఏమాత్రమూ పట్టించుకోకుండానే అమెరికా బలగాల ఉపసంహరణ జరిగిన నేపథ్యంలో ... మోడీ ప్రభుత్వం తన ఏకపక్ష అమెరికా అనుకూల విదేశాంగ విధానాన్ని పున: పరిశీలించుకోవాల్సి వుంది. అమెరికాతో అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక పొత్తును కూడా సమీక్షించుకోవాల్సి వుంది. ఆఫ్ఘనిస్తాన్‌లో కింది స్థాయి మౌలిక పరిస్థితులు చాలా వేగంగా మారిపోతున్నాయి. అమెరికా బలగాల ఉపసంహరణ దాదాపు పూర్తి కావస్తున్న నేపథ్యంలో గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా తాలిబన్లు రెచ్చిపోయి, ముందుకు చొచ్చుకు పోతున్నారు. దేశంలో 85 శాతానికి పైగా భూభాగం తమ అధీనంలోనే వుందని తాలిబన్ ప్రకటించింది. అయితే, ఇది వాస్తవమా కాదా అనేది పక్కనబెడితే తాలిబన్లు ముందుకు చొచ్చుకుపోవడం ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో రెచ్చిపోతున్న వేగం చూస్తుంటే ప్రతి ఒక్కరూ విస్మయం చెందుతున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ళ యుద్ధం సాగించిన తర్వాత అమెరికా అవమానకరమైన రీతిలో పరాజయాన్ని మూటకట్టుకుంది. 2001 సెప్టెంబరులో అమెరికాలో తీవ్రవాద దాడుల తర్వాత అప్పటి అధ్యక్షుడు బుష్ ఆఫ్ఘనిస్తాన్‌పై దాడికి ఆదేశించారు. తీవ్రవాదంపై పోరును ప్రారంభించాలన్నారు. చక్రం గిర్రున తిరిగింది. 1980వ దశకంలో సోవియట్ మద్దతు వున్న ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ముజాహిదీన్లకు అమెరికా నిధులు, ఆయుధాలు అందచేసింది. జిహాద్‌లో చేరిన వారిలో ఒసామా బిన్ లాడెన్ వంటి శక్తులు వున్నాయి. దశాబ్దం తర్వాత, అమెరికా, ముజాహిదీన్ల వారసులైన తాలిబన్లపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. అధికారం నుండి తాలిబన్లను కూలదోసిన తర్వాత, అమెరికా తన ఇష్టానుసారం 'ప్రజాస్వామ్య ముసుగు'లో ఒక సరళమైన పాలనను నెలకొల్పింది. రెండు దశాబ్దాల పాటు వైమానిక యుద్ధం, ప్రత్యేక బలగాల కార్యకలాపాలు ఏవీ కూడా తాలిబన్ల చర్యలను అణచివేయలేకపోయాయి. గత కొన్నేళ్ళలో రెండు లక్షల కోట్ల డాలర్లను ఖర్చు పెట్టిన తర్వాత, 2,312 మంది సైనికుల ప్రాణ త్యాగాల తర్వాత వరుసగా వచ్చిన అమెరికా ప్రభుత్వాలన్నీ తమ ఆక్రమణను, సైనిక బలగాల మోహరింపును తగ్గిస్తూ వచ్చాయి. ఎట్టకేలకు సెప్టెంబరు నాటికల్లా అమెరికా-నాటో బలగాలన్నీ వైదొలగుతాయని బైడెన్ ప్రకటించారు. ఈ 20 ఏళ్ళ యుద్ధం ఇప్పటికి 47,600 మంది పౌరుల ప్రాణాలను బలిగొంది. అందులో 40 శాతం అమెరికా వైమానిక దాడుల్లో మరణించినవారే. దోహాలో తాలిబన్లతో ట్రంప్ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. శాంతి ఒప్పందాన్ని కూడా ప్రకటించారు. కానీ, తాత్కాలిక పరివర్తనా ప్రణాళికకు సంబంధించి ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాలిబన్లు జరిపిన చర్చలు స్తంభించాయి. ఆఫ్ఘనిస్తాన్‌ను ఈనాడు అమెరికన్లు వదిలిపెట్టిన తీరు చాలా విచిత్రంగా వుంది. తాము ఆక్రమించుకున్న దేశాలు శిధిలమైన తర్వాత ఆ దేశాలను విడిచి వెళ్ళిపోతారు. ఇరాక్‌లో జరిగింది ఇదే. అమెరికా రూపొందించిన, శిక్షణ ఇచ్చిన ఆఫ్ఘనిస్తాన్ నేషనల్ ఆర్మీ ప్రస్తుత పరిస్థితులకు సరిపోయేలా లేదు. చాలామంది సైనికులు లొంగిపోవడమో లేదా పారిపోవడమో చేస్తున్నారు. అమెరికా బలగాల ఉపసంహరణ జరిగిన ఆరు మాసాల తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌ను మొత్తంగా తాలిబన్ స్వాధీనం చేసుకుంటుందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేశాయి. అయితే తాలిబన్లు స్వాధీనం చేసుకున్నంత మాత్రాన సుస్థిరత వచ్చేయదు. ప్రస్తుతం, ప్రభావితం చేయగల జాతుల నేతలతో సంబంధాలు వున్న మిలీషియన్లు రంగంలో వున్నారు. అమెరికాచే శిక్షణ పొందిన సైనికులు వున్నారు. వీరందరూ కలిసి ప్రచ్ఛన్న యుద్ధం నెలకొల్పే పరిస్థితులు సృష్టిస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా హింస, ఘర్షణలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇదొక అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి కానుంది. సంబంధిత పక్షాల అవగాహన ఆధారంగా తాలిబన్ ప్రాతినిధ్యంతో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడమే ఇటువంటి విపత్కర పరిస్థితులను నివారించగలిగేందుకు గల ఏకైక మార్గం. తాలిబన్, ఆఫ్ఘన్ ప్రభుత్వం, ఇతర ప్రతినిధుల మధ్య ఒక ఒప్పందం కుదరడానికి దోహాలో చివరి యత్నం జరిగింది. అయితే, ఈ ప్రయత్నాలన్నిటికీ భారత్ చాలా దూరంగా వుంది. తాలిబన్లతో తనకు గల సంబంధాలను గతంలోనే విడిచిపెట్టింది. 2001లో వాజ్‌పేయి ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా దాడికి గానూ సైనిక పరమైన మద్దతు ఇవ్వడానికి ముందుకొచ్చింది. కానీ పాకిస్తాన్ ద్వారా తమ కార్యకలాపాలు చక్కబెట్టుకోవాలని అమెరికా భావించింది. ఇది, అప్పటి బిజెపి ప్రభుత్వానికి తీవ్ర నిరాశను కలిగించింది. అప్పటి నుండి, ఆఫ్ఘనిస్తాన్ వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల నిర్మాణ కార్యక్రమాల్లో అమెరికాతో కలిసి భారత్ పని చేస్తోంది. మోడీ ప్రభుత్వానికి మరింత అవమాన భారం కల్పించేలా,






తాలిబన్లతో చర్చలు చేపట్టాలని అమెరికా నిర్ణయించింది. ఎలాంటి సూత్రబద్ధత లేకుండానే చర్చలకు దిగింది. ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్న మోడీ ప్రభుత్వం దోహాలో తాలిబన్లతో సంబంధాలు నెలకొల్పుకోవడానికి ప్రయత్నించింది. తాలిబన్లతో అనుసంధానకర్తలుగా వున్న ఇరాన్, రష్యా ప్రభుత్వాలతో చర్చలు జరపడానికి విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ దేశాలకు పలుసార్లు పర్యటించారు. అయితే, బలవంతంగా తాలిబన్ స్వాధీనం చేసుకోవడంలోని చట్టబద్ధతపై సందేహాలు వ్యక్తం చేస్తూ మాస్కోలో పత్రికా సమావేశంలో జైశంకర్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే, ప్రస్తుతం తలెత్తుతున్న వాస్తవికతలకు భారత్ దూరంగా ఎలా వుందో తేటతెల్లమవుతోంది. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ నుండి అమెరికన్లు వైదొలగుతుండడంతో, ఇప్పుడు దృష్టి అంతా, అక్కడ శాంతి భద్రతలతో ప్రత్యక్ష ప్రమేయమున్న ప్రాంతీయ శక్తులపైకి మళ్ళింది. ఆఫ్ఘనిస్తాన్ పొరుగు దేశాలైన రష్యా, చైనా, భారత్, పాకిస్తాన్, సెంట్రల్ ఆసియా దేశాలైన తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్, కజకస్తాన్‌లు సభ్య దేశాలుగా వున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ)లో ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లు అబ్జర్వర్ హోదాలో వున్నాయి. ప్రస్తుతం తజకిస్తాన్ రాజధాని నగరమైన దుషాంబెలో 13, 14 తేదీల్లో ఎస్‌సిఓ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఆఫ్ఘనిస్తాన్‌పై ఎస్‌సిఓ కాంటాక్ట్ గ్రూపు కూడా సమావేశమైంది. ఈ సమావేశానికి హాజరవుతున్న జై శంకర్ ప్రాంతీయ దేశాల మద్దతు కలిగిన రాజకీయ పరిష్కారం కోసం ఎస్‌సిఓ చేస్తున్న సమిష్టి కృషిలో చేతులు కలపగలరని ఆశిస్తున్నారు. తాలిబన్‌కి సాంప్రదాయ మద్దతుదారైన పాకిస్తాన్‌కి సంబంధించినంత వరకు, ఇదొక అనూహ్యమైన పరిస్థితే. దీనివల్ల ఆ దేశ ప్రయోజనాలు, సుస్థిరత దెబ్బతినవచ్చు. పాక్ జాతీయ భద్రతా సలహాదారు మొయీద్ యూసుఫ్ ఈ నెల 9న పాకిస్తానీ పార్లమెంట్ విదేశీ సంబంధాల కమిటీ సెనెట్ ముందు హాజరై మాట్లాడారు. ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్ విస్తృత విధాన చట్రాన్ని వెల్లడించారు. మొదటగా, తాలిబన్, ఆఫ్ఘన్ ప్రభుత్వానికి మధ్య అధికార పంపిణీ ఒప్పందం జరిగేలా ప్రయత్నాలు చేయాలి. రెండవది, ఆఫ్ఘనిస్తాన్‌లో అస్థిరత కారణంగా పాకిస్తాన్ లోకి వస్తున్న శరణార్థుల వెల్లువను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. వాస్తవంగా కింది స్థాయిలో నెలకొన్న పరిస్థితులు ప్రతీదాన్నీ అధిగమిస్తున్నాయి. మొదటి మార్గం అంతలా హామీ కల్పించేలా కనిపించడం లేదు. ఈ విధానాన్ని బట్టి చూస్తే, ప్రాంతీయ సమిష్టి కృషిలో భాగం కావడానికి భారత్ ఏ మాత్రమూ వెనుకాడకూడదు. ఎలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థ లేని ఇస్లామిక్ ఎమిరేట్‌ను స్థాపిస్తామని తాలిబన్ ఇప్పటికే స్పష్టం చేసిందని పాకిస్తానీ వర్గాలు చెబుతున్నాయి. అయితే మహిళలు, బాలికల పట్ల తాలిబన్ ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందన్నదే ఇక్కడ ప్రధాన ఆందోళనగా వుంది. ఉన్నత స్థాయి వరకు మహిళల విద్యకు అనుమతిస్తామని తాలిబన్ ప్రతినిధి చెప్పారు. అయితే ఇది జరిగినపుడు మాత్రమే విశ్వసించగలం. గతంలో తాలిబన్ల పాలనలో అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న మహిళల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకునేలా ఏ ప్రాంతీయ సమిష్టి ప్రయత్నమైనా వుండాలి.

2001 నుండి వరుసగా వచ్చిన భారత ప్రభుత్వాలన్నీ కూడా అమెరికా దురాక్రమణకు మద్దతిచ్చేలానే ఆఫ్ఘన్ విధానాన్ని అనుసరిస్తూ వచ్చాయి. ఆఫ్ఘన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల నిర్మాణాలకు కోట్లాది డాలర్లను ఖర్చు పెట్టడం ద్వారా జాతి నిర్మాణంలో సాయపడుతూ వస్తున్నాయి. పర్యవసానాల గురించి ఏమాత్రమూ పట్టించుకోకుండానే అమెరికా బలగాల ఉపసంహరణ జరిగిన నేపథ్యంలో మోడీ ప్రభుత్వం తన ఏకపక్ష అమెరికా అనుకూల విదేశాంగ విధానాన్ని పున:పరిశీలించుకోవాల్సి వుంది. అమెరికాతో అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక పొత్తును కూడా సమీక్షించుకోవాల్సి వుంది. ఆఫ్ఘన్ విధానం మాదిరిగానే, చైనాకు వ్యతిరేకంగా అమెరికా సంస్థల కోసం చర్యలు తీసుకోవడం వల్ల భారత్ ఏకాకి అవుతుంది. దాని వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి మరింతగా పట్టాలు



## ఐదు లోపు తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలించవద్దు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం 2020 అమలు పేరుతో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలించే ఆలోచనలు విరమించుకోవాలని, సర్క్యులర్ 172ను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయుల తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నిరసన కార్యక్రమాలకు ప్రజా సంఘాలు కూడా సంఘీభావం ప్రకటించడం గమనించవచ్చు. అందరితో చర్చించిన తర్వాతే నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చినప్పటికి పాఠశాల విద్యా శాఖ అధికారులు మాత్రం తరగతుల తరలింపుకు వేగంగా చర్యలు చేపడుతున్నారు. నిజానికి ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతుల తరలింపు విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థికి ప్రాథమిక పాఠశాల 1 కి.మీ. లోపు ఉండాలనే నిబంధనకు విరుద్ధం. ప్రైమరీ స్కూల్, హైస్కూల్ విద్యార్థులకు పాఠశాల సమయాలు, బోధనాస్థాయి వేరువేరుగా ఉంటాయి. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు హైస్కూల్ విద్యార్థుల మాదిరి పీరియడ్లవారీ విద్యాబోధన చేయడం వల్ల విద్యా ప్రమాణాలను అందుకోలేరు. అదేవిధంగా విద్యార్థులను 3 కిలో మీటర్ల దూరంలోగల పాఠశాలలకు తరలించడం వల్ల చిన్న వయసులోనే పిల్లలు దూరప్రాంతాలకు వెళ్ళి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు తక్కువ. విద్యార్థులు స్కూలుకు వెళ్ళడానికి సరైన రవాణా సదుపాయాలు కల్పించకపోతే విద్యార్థులు పాఠశాలలకు సక్రమంగా హాజరు కాలేరు. అందువల్ల విద్యార్థులు మధ్యలోనే స్కూల్ మానివేస్తారు. ఎక్కువ మంది డ్రాపౌట్స్ గా మారేందుకు అవకాశం ఉంది. ముఖ్యంగా బాలికలను దూరప్రాంతాలకు పంపడానికి తల్లిదండ్రులు అంగీకరించకపోవచ్చు. అందువల్ల బాలికల చదువు కుంటుపడవచ్చు. 3,4,5 తరగతులను వేరుచేసి ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలలకు తరలిస్తే మొత్తం ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతుంది. విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉత్పన్న మవుతాయి. ఇది డ్రాపౌట్లకు దారితీయడమేకాక పేద విద్యార్థులకు మంచి విద్యనందించాలన్న ప్రభుత్వ లక్ష్యమే దెబ్బతింటుంది. ప్రాథమిక పాఠశాలలను రెండుగా విభజించే బదులు ప్రతీ గ్రామంలోనూ ఒకటి నుండి ఐదు తరగతులతో బాటు ప్రీ ప్రైమరీ విద్య కూడా కలిగిన ఒక బలమైన ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, నిర్వహణకు ఒక ప్రధానోపాధ్యాయుని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గందరగోళానికి గురిచేస్తున్న పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన సర్క్యులర్ 172ను నిలుపుదల చేయాలని, విద్యారంగ సంస్కరణలపై ఉపాధ్యాయ సంఘాలతోనే కాక, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎమ్మెల్సీలు, మేధావులతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా విద్యార్థుల విద్యా శ్రేయస్సు దృష్ట్యా అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయం ప్రకటించాలి. ప్రభుత్వం 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలించే ఆలోచనలు విరమించుకోవాలి.

– వాసిలి సురేష్
9494615360

# గోనెగండ్ల మండల టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా రమేష్ నాయుడు



గోనెగండ్ల జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: గోనెగండ్ల మండల టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినందుకు గౌరవనీయులు మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి గారికి టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు రమేష్ నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల గోనెగండ్ల మండల టిడిపి పార్టీ కమిటీని మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కులమతాలకతీతంగా యువతకు,సీనియర్లకు, ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలను మెప్పిస్తూ మండల కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు.2024 ఎన్నికల్లో టీడీపీ పార్టీ గెలుపు కోసం ఈ కమిటీ ఒక సైన్యంలా పనిచేస్తుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కీర్తి శేషులు మాజీ మంత్రి బి.వి.మోహన్ రెడ్డి గారి హయాంలోనే జరిగిందని అన్నారు.అధికార పక్షంలో ఉన్నపుడు తండ్రికి తగ్గ తనయుడిగా జయ నాగేశ్వర్ రెడ్డి గారు నియోజకవర్గ అభివృద్ధి భాధ్యతలను భుజాన వేసుకోని అహర్నిశలు కృషి చేసారని అన్నారు.ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నా జయ నాగేశ్వర రెడ్డి అధికార పార్టీ చేసే ప్రతి తప్పును ఎత్తి చూపుతూ ప్రజల్లోకి తీసుకెళుతున్నారని అన్నారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువత నిరుద్యోగంతో అల్లాడుతుందని అన్నారు.ఎన్నో లక్షల ఉద్యోగాలు వస్తాయనుకొని ఆశపడిన జాబ్ క్యాలెండరు కాస్త తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు.దేశంలోని అన్ని రాష్ట్రాలలో కెల్లా నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైసీపీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. నిరుద్యోగులను ఓటు బ్యాంకుగా చూసిన వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు నిరుద్యోగులు అంతా సరైన సమయం కోసం వేచి చూస్తున్నారని అన్నారు. తక్షణమే నిరుద్యోగుల కోరిక మేరకు మరొక జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ధరలపై రాజుకున్న నిప్పు



పెనుగంచిప్రోలు జూలై 16(ప్రజా పాలన)కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వలు పెంచిన పెట్రోలు. డీజిల్ ధరలను తగిం చాలని. డిమాండ్ చేస్తూ శుక్రవారం పెనుగంచిప్రోలు లోని పోలీస్ స్టేషన్ సెంటర్ లో సీఐటీయూ మండల అధ్యక్షులు దార. నాగేశ్వరరా వు. ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాగేశ్వ రరావు. మాట్లాడు తూ పెట్రోలు డీజిల్ ధరలు పె రుగుతున్న ప్రజలపై అధికాబారం పడుతున్న పాలకు లకు చీమకుట్టి నట్లు లేదని మండిపడారు. నిత్యావ సర ధరలు పెరుగుదలతో సా మా న్యుడు జీవనం భా రంగా మారిందాన్నారు. ప్రభుత్వలు కళ్ళు తెరిచి ప్రజ ల సమస్యలు పరిష్కహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు పెనుగొం డ. గోపాలారవు. వెంకటేశ్వరరావు రవి. అరికట్ల. సుం దరరావు. వేము కాసులు.అయిత మల్ల. శ్రీను గోపి. తదితరులు పాల్గొని నిరసన తెలుపుతూ నిత్యావస ర సరుకులు. పెట్రోలు. డీజిల్ ధరలు తగ్గించాలని ని నాదాలు చేశారు.


## పల్లపట్ల గ్రామంలో రైతు చైతన్య యాత్ర




నిజాంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : మండలం లోని పల్లపట్ల గ్రామ సచివాలయం రైతుభరోసా కేంద్రం వద్ద మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అధ్యక్షతన పల్లపట్ల గ్రామ సర్పంచ్ గంగుల వెంకట రత్నప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పంద్రబోయిన బసవ పున్నారావు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు సమక్షంలో రైతు చైతన్యయాత్రలు కార్యక్రమం నిర్వహించారు.రైతులు సాంకేతిక పరిజ్ఞానం తో వ్యవసాయ మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని,ఆర్ బికె ల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పొందవచ్చని, రైతులందరు ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి తక్కువ ఖర్చు తో నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని, అవసరమైన మేరకే ఎరువులు, రసాయన మందులు ఉపయోగించాలని అలా కాని పక్షంలో భూసారం తగ్గి, వాతావరణ కాలుష్యం ఏర్పడి, ఈ ప్రభావం మనిషి ఆరోగ్య స్థితి గతులను దెబ్బ తీస్తుందని గ్రామ రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమం లో ఎఫ్ డి ఓ కౌసర్,వి ఆర్ ఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ రైతు భరోసా రైతు చైతన్య

జగ్గయ్యపేటజులై16(ప్రజాపాలన) జగ్గయ్యపేట మం డలంలోని కేతవారి



అగ్రహారం, ముక్తేశ్వరపురం గ్రామా ల్లో వై ఎస్ ఆర్ రైతు భరోసా రైతు చైతన్య యాత్రలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం వారు గుర్తించిన వ రి వంగడాలు సాగు చేయాలని సూచించారు సేంద్రి య ఎరువుల వాడకం,విత్తనశుద్ధి, ఈ క్రాప్ బుకింగ్ త దితర అంశాల పైన అవగాహన కల్పించారు పశుసం వర్ధక శాఖ ఏడీఏ మాట్లాడుతూ పశు వులకు కృత్రిమ గర్భధారణ, వాక్సినేషన్, బహువార్షిక పశుగ్రాసాల పెంపకం వంటి వాటిపై అవగాహన కల్పించారు సబ్సి డీపై వచ్చే గడ్డి జొన్న విత్తనాలు పంపిణీ చేయడం జ రిగింది,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికా రి వి వరలక్ష్మి, ఆ సంవర్ధక శాఖ అధికారులు శ్రీనివాస్ నాయక్, ప్రసన్న గ్రామ సర్పంచులు పంచాయతీ సెక్ర టరీలు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రై తులు పాల్గొన్నారు.

## ప్రజాశక్తి ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం చేపట్టిన డివిజన్ ఇంచార్జి రంగయ్య



కర్నూలు, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరియు ప్రజాశక్తి దినపత్రిక 41వ వార్షికోత్సవం పురస్కరించుకుని మండలకేంద్రమయిన గోనెగండ్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రజాశక్తి ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం చేపట్టిన డివిజన్ ఇంచార్జి రంగయ్య,విలేఖరి దండు ఖాజా.ఈ కార్యక్రమానికి హాజరైన మండల తహశీల్దార్వేణుగోపాల్,ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్,ఎంఈఓ వినోద్ కుమార్,ఈపీఓఆర్డీ హారున్ రషీద్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భీముడు నాయక్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎస్బి మన్సూర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు గాజులదిన్నె మల్లికార్జున రెడ్డి, ఐరన్ బండ మునీశ్వర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు నరసింహులు, వీఆర్వోల సంఘం నాయకుడు శేకన్న నాతోటి పాత్రికేయ మిత్రుల బృందం.మొక్కలు నాటుతున్న ఎంఆర్ఓ,ఎంపిడివో, ఎంఇఓ,ప్రిన్సిపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్,

# రైతులకు సబ్సిడీ ద్వారా వరి విత్తనాలు



చల్లపల్లి-(ప్రజాపాలన): రైతులకు సబ్సిడీ వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని కృష్ణాజిల్లా చల్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి సింధు తెలిపారు చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం రైతు భరోసా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ శాఖ అధికారి సాయిసింధు పాల్గొని రైతులకు ఖరీఫ్ సాగుపై పలు సూచనలు సలహాలు అందించారు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించి అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన విత్తనాలు సబ్సిడీపై అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రతి రైతు సాగుచేసిన పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు పశువైద్యాధికారి రైతు భరోసా కేంద్రం కార్యదర్శులు లక్ష్మీ సుబ్రహ్మణ్యేశ్వరి గ్రామ వాలంటీర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుబాబు రైతులకు అండగా త్వరలో తెలుగుదేశం పార్టీ తరపున పాదయాత్ర: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ16జూలైప్రజాపాలన:స్థానిక మార్కెట్ యా ర్డ్ నందు అఖిలపక్షాల వారు ఏర్పాటు చేసిన సుబా బులు, జామాయిల్ రైతుల జిల్లా సదస్సులో రైతులు, అఖిలపక్ష నాయకులతో కలిసి సదస్సులో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొని అనం తరంమీడియా వారితో మాట్లాడుతూరాష్ట్రం మొత్తం మీద లక్షా 87 వేల 5 ఎకరాలు సుబాబుల సాగు జ రుగుతుందన్నారుసుబా బుల రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది నియోజకవర్గంలో 32 వేల ఎకరా ల వరకు సుబాబులు సాగు జరుగుచున్నది.గత తె లుగుదేశ ప్రభుత్వ హయాంలో దాదాపు టన్నుకు 35 00 రూపాయలు ఇచ్చిన సమయంలో ఇప్పుడు స్థా నికంగా ఉన్న శాసనసభ్యులు, వైసీపీ నాయకులు మ మ్మల్ని బూతులు తిట్టి పాదయాత్రలు చేసారు.అధి కారంలోకి వచ్చిన తరువాత టన్నుకు 5 వేలు ఇప్పి స్తామని చాలా ఆర్భాటంగా ప్రగల్బాలు పలికారు.ఈ రోజు ప్రభుత్వం మీదే, దాదాపు రెండున్నర సంవ త్స రాలు అవుతుంది సుబాబుల రైతుల పట్ల మీ జాడ ఏది?సుబాబుల రైతులకు గిట్టుబాటు ధర కల్పించ డంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.ఆనాడు అ సెంబ్లీలో హడావిడిగా ఒక కమిటీని వేశారు.ఆ కమిటీ జాడ కూడా కనిపించడం లేదు.కోవిడ్ తగ్గినసుబాబు రైతులకు అండగా పాదయాత్ర చేయనున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి సు బాబుల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పూర్వ వై భవం తీసుకురావాలని ఈ సందర్భంగా రాష్ట్రప్రభు త్వాన్ని ఆమె డిమాండ్ చేసారు.



## దెందులూరు నియోజకవర్గం ఏలూరు మండలం చాటపర్రు గ్రామం లో శాసనసభ్యులు కొటారి అబ్బయ్య చౌదరి గారు పర్యటన

ఏలూరు, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: చాటపర్రు లో కోవిడ్ వాక్సిన్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఉన్న ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు ఏలూరు మండల గ్రామాలలో 90% వాక్సిన్ పూర్తిచేశామని బాలింతలకు గర్భిణీ స్త్రీలకు తల్లి బిడ్డ తల్లులకు 10 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ 45/సంవత్సరాలు పైబడిన వారందరికీ 90% వ్యాక్సిన్ పూర్తి చేశామని సహకరించిన డాక్టర్లకు ఆరోగ్య సిబ్బందికి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు చాటపర్రు ప్రజలు పలు సమస్యల మీద వార్నికలవగా వెంటనే అధికారులు పిలిచి అక్కడే పరిష్కార మార్గం చూపించారు. మన శాసన సభ్యులు విద్యావేత్త ఒక ఎమ్మెల్యే అయితే నియోజకవర్గం ఎలా అభివృద్ధి చెందుతుందో మన శాసన సభ్యులు చూసి నేర్చుకోవాలని అక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

## అభివృద్ధికి నోచుకోని పెద్దమర్రివీడు గ్రామం

### పట్టించుకోని సంబంధిత



### అధికారులు:టిఎన్ఎస్ఎఫ్ మాదిగ నాగరాజు

గోనెగండ్ల జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ఎంఎల్ ఎ డా.బివి జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మెరకు గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దమర్రివీడు గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజి కాలువలు లేకపోవడంతో మురుగునీరు నడిరోడ్డుపై ప్రవహించి దుర్వాసన వెదజల్లుతున్న, అధికారులు,నాయకులు పట్టించుకోవడం లేదని స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు టిఎన్ఎస్ఎఫ్ మాదిగ నాగరాజు,అబ్దుల్ల ఆవేదన వ్యక్తం చేశారు.పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాగా మురుగు నీరు నడిరోడ్డుపై ప్రవహిస్తున్న,పట్టించుకోవడం లేదని,మురుగు నీటి పైన రెండు ఏళ్ల తరబడి స్థానిక కాలనీవాసులు వెళ్లాల్సి ఉందని తెలిపారు.గతంలో పలుమార్లు ఈ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని,అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని, అయితే ఈ విషయంపై ఎంపిడిఓ ప్రవిణ్ కుమార్ గారికీ విన్నవించుకున్నా, గాలిలో దీపం పెట్టి కరుణించని భగవంతుడి కోసం ఎదురు చూసినట్లు ఉందని తెలిపారు.అయ్యా ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ సార్ గారు ఇప్పటికైనా ఒ అధికారిగ స్పందించి మాగ్రామంలో మౌలిక వసతులు కల్పించి సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మురుగునీరు నడిరోడ్డుపై తప్రవహించకుండా చూడాలని,లేని ఎడల తెలుదేశం పార్టీ అద్వర్యంలో గ్రామస్తులతో కలసి కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు గ్రామ అభివృద్ధి కొరకు న్యాయపోరాటం చేస్తామని డిమాండ్ చేస్తూ,గ్రామ %జూ% నాయకులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్రన్న గౌడు,నబి,ఈరన్న గౌడు,నర్సోజీ,రసూల్ మౌలభాష,వడ్డె చంద్ర,రంగసామి,ధస్తగిరి,ఖాజ,తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ బీమా అందజేత



పెనుగంచిప్రోలుజులై16ప్రజాపాలన:మండలపరిధిలో అనిగండ్లపాడు గ్రామానికి చెందిన శాసనాల శ్రీనివాస రావు గత కొద్ది రోజుల క్రితం అకాల మృతి చెందారు, వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉండగా, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపె ట్టిన వైఎస్ఆర్ బీమాలో భాగంగా జగ్గయ్యపేట శాస నసభ్యులు సామినేని ఉదయభాను చొరవతో గ్రా మ పంచాయతీ బి.జ్యోతి బ్రహ్మం కృషితో ఈరోజు రెండు లక్షల రూపాయల నగదును వారికి అందజేయడం జ రిగింది.ఈకార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి బ్రహ్మం, పం చాయతీ కార్యదర్శి అలీమ్, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధా, గ్రామ మహిళా పోలీస్ చందన, గ్రామ వాలంటీ ర్లు,నా యకులు పాల్గొన్నారు.

# తోటను వెంటాడుతున్న కేసు..!



కాకినాడ, జూలై 16, :మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను పాతికేళ్ల క్రితం కేసు ఇంకా వెంటాడుతూనే ఉంది. దాంతో ఆయన ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యానన్న సంతోషం పూర్తిగా లేకుండా పోయింది. తోట తోట త్రిమూర్తులుపై అటు విపక్షం లోను ఇటు స్వపక్షంలోను రాజకీయ ప్రత్యర్ధులు గట్టిగానే ఉన్నారు దాంతో ఆయనపై ముప్పేట దాడిగా విమర్శల వర్షం తూర్పుగోదావరి జిల్లాలో కురుస్తుంది. ఎమ్మెల్సీగా తోట ను ఎంపిక చేసిన వెంటనే ఆయనను ప్రమాణ స్వీకారం చేయకుండా అడ్డుపడేందుకు పాత కేసులను ప్రత్యర్ధులు గవర్నర్ దృష్టి లో పెట్టారు. ఇందులో ముఖ్యమైంది దళితుల శిరోముండనం కేసు. వ్యవహారం సంక్లిష్టంగా మారడంతో స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రంగంలోకి దిగి గవర్నర్ తో భేటీ అయ్యి క్లారిటీ ఇచ్చేశారు. దాంతో తోట తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీ గా పదవీస్వీకారం చేసేసారు. తూర్పుగోదావరి జిల్లాలో మూడు ప్రధాన సామాజిక వర్గాలు అత్యధికంగా ఉంటారు. ఇందులో కాపు, బిసి, ఎస్సి సామాజిక వర్గాల హవా నడుస్తుంది. కాపు సామాజికవర్గంలో గట్టి పట్టు ఉన్న నేతగా ఉన్న తోట త్రిమూర్తులు మూడు దశాబ్దాలుగా జిల్లాలో తనదైన రాజకీయాలే సాగిస్తున్నారు. ఆయన వైసిపి లో చేరిన తరువాత జగన్ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి కమ్మ సామాజికవర్గం స్థానంగా ముద్రపడిన మండపేట లో మునిసిపాలిటీ లో అత్యధిక స్థానాలు గెలిచి ఫ్యాన్ పార్టీ జయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలోనే జగన్ తోట తోట త్రిమూర్తులుకు పదవిని సైతం కట్టబెట్టారు. మండపేట తో పాటు అమలాపురం పార్లమెంట్ స్థానం పార్టీ బాధ్యతలను ప్రస్తుతం తోట త్రిమూర్తులు పర్యవేక్షిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తోటకు ఇచ్చిన ఎమ్మెల్సీ తో పార్టీకి జిల్లాలో జోరు మరింత పెరుగుతుందన్నది వైసిపి అధినేత అంచనాగా ఉందని భావిస్తున్నారు. అయితే ఆయన బాధ్యతలు ఇలా చేపట్టారో లేదో వైసిపి కి ఆయువు పట్టుగా ఉండే దళిత సామాజికవర్గాన్ని ఇదే అదనుగా చీల్చాలన్న ఎత్తుగడలతో రాజకీయాలు జోరందుకున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో దళితులు నిత్యం ధర్నాలు, ర్యాలీలతో తోట తోట త్రిమూర్తులుకు వ్యతిరేకంగా ఎక్కడో అక్కడ ఆందోళన సాగిస్తూ తోటకు పాత కేసు తలనొప్పి కొనసాగేలా చేస్తున్నారు. తోట త్రిమూర్తులు తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు కూడా దళితుల శిరోముండనం కేసు పై ఇంత రాద్ధాంతం జరిగింది లేదు. అప్పుడు ఆయన పవిత్రుడు అన్నట్లు వ్యవహరించడాన్ని వైసిపి ఎత్తిచూపుతుంది. శిరోముండనం కేసు పాతికేళ్ళు అవుతున్నా ఇంకా ముందుకు సాగలేదు. నాడు ఈ కేసు పై ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు ఒకప్పుడు తోట తోట త్రిమూర్తులు బద్ధ రాజకీయవిరోధి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాత్రమే పోరాటం చేసేవారు. తోట తోట త్రిమూర్తులు వైసిపి లో చేరినా ఈ కేసు విషయంలో రాజీ పడబోనని బోస్ గతంలోనే ప్రకటించినా ప్రస్తుత పరిణామాల రీత్యా సైలెంట్ గా వ్యవహారం గమనిస్తున్నారు. అయితే దళిత సంఘాలు మాత్రం తోట ఎమ్మెల్సీ వ్యహారాన్ని ఎక్కడో అక్కడ రచ్చ చేసన్తానే వస్తున్నాయి. రాజకీయాన్ని రాజకీయంతో తిప్పికొట్టాలన్న వ్యూహంతో తోట త్రిమూర్తులు తాజాగా వైసిపి దళితులతో సన్మాన కార్యక్రమం భారీ ఎత్తున ఏర్పాటు చేయించుకున్నారు. దీన్ని అడ్డుకునేందుకు అనుకున్నట్లే ఆయన వ్యతిరేక దళిత వర్గాలు అక్కడికి చేరుకొని ధర్నా చేపట్టాయి. దాంతో మండపేట లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ మొత్తానికి తోట తోట త్రిమూర్తులు సన్మానం సజావుగానే నడిచింది. పదవిలోకి వచ్చి పదిరోజులు పట్టుమని కాకుండా ఎక్కిన రోజునుంచి వివాదాలు తోటను చుట్టుముట్టడమే కాదు వైసిపి ని డిఫెన్స్ లో పడేశాయి. అయితే వీటన్నిటికీ సీనియర్ రాజకీయ వేత్త తోట త్రిమూర్తులు ఎలా చెక్ పెడతారో చూడాలి. నిర్ణయం తీసుకున్నాకా వెనక్కు తగ్గే అలవాటు లేని జగన్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరం.

## అర్థం కాని జగన్ వ్యూహం

విజయవాడ, జూలై 16, :బీజేపీ ఒక రాజకీయ పార్టీ. అద్భుతమైన వ్యూహాలు కలిగిన పార్టీ. లేకపోతే రెండే రెండు సీట్లు కలిగిన చోటు నుంచి ఈ రోజున రెండు సార్లు ఫుల్ మెజారిటీతో కేంద్రంలో గద్దె మీద ఎలా కూర్చోగలదు. దేశంలో రాజకీయం మొత్తం ఔపోసన పట్టేసిన పార్టీ కూడా అది. ఇక ఏపీలో రాజకీయం మీద ఆ పార్టీకి అవగాహన తక్కువగా అనుకుంటే అవతలవారిదే పొరపాటు. ఏపీలో బీజేపీ సొంతంగా ఎదుగూ బొదుగూ లేని స్థితిలో ఉంది. మరో వైపు అధికార వైసీపీ, విపక్ష టీడీపీ కూడా స్నేహం కోసం చేతులు చాస్తున్నాయి. జగన్ ఢిల్లీ వెళ్ళి వస్తున్నారు, పెద్దలను కలసి వినతులు చేస్తున్నారు. ఇలా తొలి రెండేళ్లలో పది సార్లు పూర్తి అయింది. మరో మూడేళ్లలో మరిన్ని ఢిల్లీ టూర్లు కూడా ఉన్నాయి. అయితే దీని వల్ల ఏమి ఒరిగింది అంటే పెదవి విరుపే జవాబు అవుతుంది. తాజాగా కేంద్ర పెద్దలను కలసి కనీసం అప్పు చేసుకునే వెసులుబాటు అయినా ఇవ్వండి మహాప్రభో అని వేడుకున్నా కూడా ససేమిరా కుదరదు అంటూ కోత విధించారు. ఏపీ రుణపతిమితిలో భారీ కటింగ్ విధించి జగన్ కి గట్టి షాక్ ఇచ్చేశారు. 43 వేల కోట్ల దాకా రుణ పరిమితిని పెంచమంటే 27 వేల కోట్లకు లెక్కను దించేశారు. ఏపీ ఖజానా సంగతి అందరికీ తెలుసు. అక్కడ ఏమీ లెదు అని ఢిల్లీ పెద్దలకూ తెలుసు. మరి జగన్ ఈ రెండేళ్ళలో ఏం చేశారు అంటే అప్పులే చేసారు. నాడు టీడీపీ అదే చేసింది. ఇలా రెండు ప్రభుత్వాలు కలసి ఏడేళ్ళ కాలంలో ఏకంగా అప్పులను నాలుగు లక్షల కోట్లకు పెంచేశారు. మరో మూడేళ్ళు జగన్ అప్పులు చేస్తే కచ్చితంగా ఆరు లక్షల కోట్లకు చేరిపోతుంది. ఇప్పటికే ఏపీ దివాళా తీసిందని ఆర్ధిక నిపుణులు అంటున్నారు. మొత్తానికి కేంద్రం రుణ పరిమితిలకు కోత వేయడానికి ఇదొక ప్రధాన కారణం అంటున్నారు. జగన్ సర్కార్ కి చెప్పుకోవడానికి సంక్షేమమే ఉంది. ఈ మధ్యనే ప్రభుత్వ సొమ్ముతో పంచుడేంది అంటూ సోము వీర్రాజు గర్జించారు. కేంద్రానిదీ అదే ఒపీనియన్. జగన్ అలా రాజకీయంగా ఎదిగిపోతూంటే తమకు ఇబ్బంది. అందుకే ఎక్కడ మీట నొక్కాలో అక్కడే నొక్కేశారు. కేంద్రం నిధులు ఇవ్వదు. అప్పులు అయినా చేసుకోనివ్వదు. మరి సర్కార్ బండిని నడిపేది ఎలా. ఇలా జగన్ చక్రబంధంలో ఉంటేనే కదా రాజకీయంగా బ్యాడ్ అయ్యేది. జనాలకు ఈ విషయాలు తెలియవు పథకాలలో కోత వేసినా అవి ఆగినా నెగిటివిటే వచ్చేస్తుంది. అందుకే బీజేపీ ఇలా షాక్ ఇచ్చేసింది అంటున్నారు. మొత్తానికి కేంద్రంతో గుడ్ రిలేషన్స్ జగన్ వైపు నుంచి ఉన్నాయి. కానీ అక్కడ ఉన్నది మోడీ, అమిత్ షా. అందుకే వారికి జగన్ దగ్గరా కాదు, దూరమూ కాదు. మరి ఏమిటి అంటే జవాబు ఉండదంతే.

# అధికారంలో ఉంటే మారిపోతారా..?

విజయవాడ, జూలై 16,:రాష్ట్రంలో రాజకీయాలు మారాయి. అధికారం చేతిలో ఉంటే.. ఒకలా.. లేకపోతే.. మరోలా వ్యవహరించడం ఇప్పుడు కామన్‌గా మారిపోయింది. విషయం ఏదైనా సరే.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. ఒకలా? అధికారంలోకి ఉంటే మరోలా వైసీపీ అధినేత జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అంటున్నారు పరిశీలకులు. గతంలో పోలవరం అంచనాలను పెంచాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్ దీనిని వ్యతిరేకించి.. కేంద్రానికి లేఖలు సమర్పించారు. కేవలం మామూళ్ల కోసం.. కమిషన్ల కోసమే ఇలా అంచనాలు పెంచారంటూ.. చంద్రబాబు సర్కారుపై నిప్పులు చెరిగారు. ఇక, ఇదే విషయంలో అధికారంలోకి రాగానే జగన్ అంచనాలు పెంచాలంటూ.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అదే సమయంలో చంద్రబాబు.. గతంలో జగన్ పాటనే పాడుతున్నారు. మామూళ్ల కోసమే అంచనాల పెంపు కోరుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఒక్క విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో ఇరువురు నేతలు అప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారు. తాజాగా విద్యార్థుల పరీక్షల విషయంలోనూ ఇరువురూ అదే పంథాను ఎంచుకున్నారు. గతంలో చంద్రబాబు హయాంలో పిల్లలపై ఒత్తిడి పెంచారనే వ్యాఖ్యలు వినిపించాయి. కార్పొరేట్ విద్యను భారీగా ప్రోత్సహించారు. దీంతో అప్పట్లో విద్యార్థులు కారణాలు ఏవైనా ఈ ఒత్తిళ్లు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ విషయంపై గతంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్.. తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు వైఖరి వల్లే.. విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారని.. దీనికి ఆయనే బాధ్యత వహించాలని అన్నారు. పైగా బాబు కేబినెట్లో మంత్రిగా ఉన్న నారాయణ విద్యా వ్యాపారాన్ని బాబు ఎంకరేజ్ చేస్తున్నారంటూ నాడు వైసీపీ నేతలు అంతా గగ్గోలు పెట్టారు. కట్ చేస్తే.. ఇప్పుడు జగన్ అధికారంలో ఉన్నారు. అయితే.. గతంలో చంద్రబాబు మాదిరిగా కాకపోయినా.. కరోనా సమయంలోనూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించే తీరుతామని.. ఆయన ప్రకటించి.. రాజకీయంగా విమర్శల పాలయ్యారు. కరోనా ముప్పు ఉందని తెలిసి కూడా ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ ఇచ్చి వివాదం కావడం.. సుప్రీంకోర్టు జోక్యంతో నిలుపుదల చేయడం వంటివి తెలిసిందే. అయితే ఇక్కడ ఇదే విషయంలో టీడీపీ మళ్లీ జగన్ పాత్రనే పోషించింది. కరోనాతో విద్యార్థులు మృతి చెందితే.. ఏం చేస్తారని.. ప్రశ్నించారు టీడీపీ యువ నాయకుడు లోకేష్. అంతేకాదు.. ఏ ఒక్కరు చనిపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇక కీలకమైన ప్రత్యేక హోదా విషయంలో బాబు యూటర్న్ తీసుకున్నారంటూ.. ఆయన కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదంటూ తీవ్ర విమర్శలు చేసింది వైసీపీ.. ఇప్పుడు జగన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే అసలు ప్రత్యేక హోదా గురించే మాట్లాడడం లేదు. ఇలా.. అధికారంలో ఉంటే.. ఒకలాగా.. అధికారంలో లేకపోతే.. మరోలా వ్యవహరించడం అనేది ఇక్కడ రాజకీయ నాయకులకు చాలా కామన్ అయిపోయింది.

# సాగు... సాగేదెలా..?

విజయవాడ, జూలై 16, :ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్న వేళ కృష్ణా నదిపై ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లోకి వచ్చిన నీరు వచ్చినట్లే దిగువకు పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు కృష్ణా నదితోనే సాగు, తాగునీరు అందుతోంది. రాయలసీమ, కోస్తా జిల్లాల్లోని కృష్ణా డెల్టాల కింద 50 లక్షల ఎకరాలకుపైగా కృష్ణా నీటిపై ఆధారపడిన ఆయకట్టు ఉంది. ప్రకాశం బ్యారేజి కింద కృష్ణా డెల్టాలో పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 13.5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే నాగార్జున సాగర్ కింద గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 14.5 లక్షల ఎకరాలుంటే శ్రీశైలం కింద రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో దాదాపు 20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కనీస నీటి మట్టాల దాకా నిల్వచేయకుండా వచ్చిన నీటిని వచ్చినట్లే తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో వృథాగా దిగువకు వదిలేస్తున్న తీరుపట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో డెడ్‌స్టోరేజికి పడిపోయిన ప్రాజెక్టుల్లోని నీటి మట్టాలు జూన్, జులైలో కురిసే వర్షాలకు, ఎగువప్రాంతం నుంచి వచ్చే వరదలకు క్రమేణా నీటి మట్టం పెరిగితే పంటకాల్వలకు నీరు ఇవ్వడం పరిపాటి. అయితే ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్‌లలోకి వచ్చిన నీటిని వచ్చినట్లే విద్యుత్ ఉత్పత్తితో దిగువకు వదిలేస్తోంది. జూన్ నుంచే శ్రీశైలం రిజర్వాయర్‌లోకి వరద ప్రవాహం ఇప్పటిదాకా దాదాపు 24 టిఎంసిలకు పైగా రాగా, దాదాపు 20 టిఎంసిల నీటిని దిగువకు వదిలేశారు. ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్‌లోకి వస్తున్న వరద ప్రవాహం పూర్తిగా తగ్గిపోయినా తెలంగాణ శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం నుంచి సగటున 11 వేల క్యూసెక్కులను దిగువకు వదులుతోంది. అలాగే నాగార్జునసాగర్ డ్యామ్‌ను కూడా తెలంగాణ ఖాళీ చేస్తోంది. పులిచింతల నుంచి కూడా సగటున ఏడువేల క్యూసెక్కులను విద్యుత్ ఉత్పత్తితో దిగువకు



వదులుతున్నారు. పులిచింతల నుంచి వచ్చే నీటికి నిల్వచేసుకునే అవకాశం ప్రకాశం బ్యారేజిలో లేకపోవడంతో ప్రకాశం బ్యారేజి నుంచి సముద్రంలోకి వృథాగా వదిలే పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టుల్లో చేపట్టిన విద్యుత్ ఉత్పత్తిని కృష్ణానదీ యజమాన్య బోర్డు నిలిపివేయాలని చెప్పినా, ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఆందోళన చెందుతున్నా... తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా యథేచ్ఛగా నీటిని విద్యుత్ ఉత్పత్తికి వాడుతున్న తీరు రాష్ట్ర రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. మరో వైపు శ్రీశైలం జల వివాదంపై తెలంగాణ చేస్తున్న ఆరోపణలను అడ్డుకునేందుకు రాష్ట్ర యంత్రాంగం పావులు కదుపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు నీటిపారుదల రంగానికి సంబంధించినదే కాదని, కేవలం జల విద్యుత్ ప్రాజెక్టు మాత్రమేనని తెలంగాణ ముఖ్యమంత్రి నేరుగా ప్రకటించడం సరికాదని రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. అందుకు తగ్గ పత్రాలను సిద్ధం చేసే పనిలో వారు నిమగ్నమై ఉన్నారు. కృష్ణా నది యాజమాన్య బోర్డులో వాదించేందుకు కూడా అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం 1960లో మొదలు కాగా 1980లో జాతికి అంకితం చేశారు. తొలుత జల విద్యుత్ ప్రాజెక్టుగానే నిర్మించినప్పటికీ తరువాత కాలంలో సాగు, తాగు నీటికి కూడా వినియోగించడం ప్రారంభించారు. చాలా సంవత్సరాలపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నీటిని సాగుకు సజావుగానే వినియోగించుకున్నారు. అయితే గత కొద్ది రోజులుగా రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం ప్రారంభం కావడం, తెలంగాణ రాష్ట్రం యదేచ్ఛగా విద్యుత్ ఉత్పత్తిని చేస్తుండడంతో మరింత ముదిరింది. ఈ ప్రాజెక్టు కేవలం విద్యుత్ కోసమే నిర్మించారని తెలంగాణ ముఖ్యమంత్రి బాహాటంగా ప్రకటించారు. ఎక్కడా సాగునీటికి అన్నది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇందుకు అనుగుణంగానే కృష్ణా నదీ యాజమాన్య బోర్డులో దీనిని విద్యుత్ ప్రాజెక్టుగానే చూపించడాన్ని వారు అనుకూలంగా మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. అయితే కేంద్ర జలసంఘం రూపొందించిన నివేదికలో మాత్రం దీనిని బహుళార్ధ సాధక ప్రాజెక్టుగానే చూపించడం గమనార్హం. ఇందులోనే శ్రీశైలం కుడి గట్టు కాలువ ద్వారా వరి పంటకు సాగుపైనా ప్రస్తావించారు. పంటలకు ఉపయోగబడేలా తీసుకుంటున్న చర్యలను కూడా ఇదే నివేదికలో పొందుపరచడం గమనార్హం. నేరుగా కేంద్ర జలసంఘం నివేదికలోనే ఈ అంశాలను అధికారికంగా పేర్కొనడాన్ని ఇప్పుడు రాష్ట్ర అధికారులు కృష్ణా ట్రిబ్యునల్, కేంద్రం దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ చేస్తున్న వాదనను తిప్పికొట్టేందు ఈ నివేదికను కూడా నేరుగా సిడబ్ల్యుసికి సమర్పించి వివరంగా చర్చించాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో కృష్ణా జలాల వినియోగానికి సంబంధించి పలు అవార్డుల్లో నీటి పంపకాలు, ఎగువ, దిగువ రాష్ట్రాల్లో ఉన్న పలు ప్రాజెక్టులకు ఆయా అవార్డుల్లో చేసిన కేటాయింపులు కూడా అధికారికంగా జరిగినవేనని, అందువల్ల దీనిని కేవలం విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుగా మాత్రమే చూడడం సరికాదని రాష్ట్ర అధికారులు అంటున్నారు. ఈ విషయాన్ని కూడా కేంద్రం దృష్టికి, ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని యోచిస్తున్నారు. ఇరదుకు కావాల్సిన పత్రాలను కూడా సిద్ధం చేసుకునేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది.

# బహుజనులు చైతన్యవంతం కావాలి !

ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రంలో బహుజనులపై అనేక చోట్ల అనేక దాడులు, ఆక్రమణలు జరుగుతున్నాయి. అలాగని ఇంతకు ముందు జరగలేదా ? అంటే జరిగాయి కాబట్టే బహుజనులు ఆంధ్రప్రదేశ్ లో గడచిన ఎన్నికలలో స్పష్టమైన తీర్పు ద్వారా తమ ఆగ్రహాన్ని ప్రకటించారు. కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారు. బహుజన సంక్షేమ పరిపాలనను అందించమని ఆశీర్వదించారు. “ నేను విన్నాను, నేను వున్నాను “ అని గద్దెనెక్కిన జగన్ ప్రభుత్వం లో బహుజనులకు అడుగడుగునా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆనాడు రాజ్యాంగ రచనలో భారతరత్న, డా. బి. ఆర్. అంబేద్కర్ మహనీయుడు “ ఓటు విలువను జాగ్రత్తగా ఉపయోగించకపోతే రాజ్యాధికారానికి దూరంగా జరిగిన కులాలు, వర్గాలు, జాతులు క్రమంగా తమ అస్తిత్వాన్ని, మనుగడను కోల్పోతాయి “ అని బోధించిన మూల సూత్రాన్ని జాగ్రత్తగా అమలు పరచిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, నేటి సూద్రులలోని కమ్మ, రెడ్డి, కాపులు తమ రాజ్యాధికార కాంక్షను నిలబెట్టుకున్నారు. తమ తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి అన్ని మార్గాలను అవలంభిస్తున్నారు. చరిత్రను ఇతర కులాల ఓట్లతో నిర్మించుకొంటున్నారు. ఈ పరిణామ క్రమాన్ని చూస్తున్న బహుజనులు అగ్రకుల నాయకుల పల్లకీలను మోసే బోయీలుగా, బానిసలుగా వుంటున్నారు. కేవలం ప్రభుత్వాలు ప్రకటించే సంక్షేమ పథకాలను అనుభవించడానికే ఆసక్తి కనబరుస్తున్నారు. అగ్రకుల నాయకులు విదిల్చే ఎంగిలి మెతుకుల వంటి పథకాల ద్వారా మన బహుజనులు ఆర్థికంగా ఎదుగుతూనే అసలు లక్ష్యమైన రాజ్యాధికార సిద్ధాంతాన్ని నీరుకార్చుతున్నారు. ఇది ఎంతమాత్రం సమంజసం కాదు. ఈ దేశంలో జరిగిన అనేక పరిణామాలలో ఉత్తర ప్రదేశ్, బీహార్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో వచ్చిన అధికార మార్పు ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు జరుగదు. జరుగక పోవటానికి చాలా కారణాలను మనం చెప్పుకోవచ్చు. కానీ ఇప్పటికే బహుజనులకు ఆలస్యమైన రాజ్యాధికారాన్ని సాధించుకునే ఒక మార్పు ఆంధ్రప్రదేశ్ లో జరగాల్సి వుంది. అనేక ఉద్యమాలలో తమ డబ్బును, సమయాన్ని వెచ్చిస్తున్న వాస్తవ బహుజన ఉద్యమ కారులు, నాయకులు కేవలం అగ్రకుల ప్రభుత్వాలలో అధికారం అనుభవిస్తున్న, అగ్రకుల పార్టీల జెండాలు, ఎజెండాలు మోస్తున్న నకిలీ బహుజన నాయకుల మోసపు తెలివి తేటల క్రింద అనామకులవుతున్నారు. దారుణంగా ఓడిపోతున్నారు. దీనికి విరుగుడు, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ బహుజనులు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ( %భూా=ూ% ) ఉద్యమిస్తోంది. తమ శక్తిని పుంజుకునే మార్గాలలో బహుజన మీడియాలను అభివృద్ధి పరచుకోవాలి. సంఘానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల సపోర్ట్ కావాలి. ముఖ్యంగా తమదైన బలమైన వ్యవస్థలను అన్ని రంగాలలో సృష్టించుకోవాలి. కలసి వచ్చే వ్యక్తుల, సంఘాల, సానుభూతి పరుల, సాహిత్య కారుల ద్వారా అభ్యుదయ పథంలో నడవాలి. ఎక్కడ బహుజనులకు అన్యాయం జరిగితే అక్కడ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జెండా, అజెండా, నాయకత్వం కన్పించాలి. కనిపిస్తుందన్న నమ్మకం ప్తస్తుత ఆంధ్రప్రదేశ్ నాయకత్వంపై అందరికీ వున్నది. వీరు తమ దైన మార్గంలో నెమ్మదిగా, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న గ్రామ, మండల, జిల్లా నాయకత్వాన్ని నిలబెట్టుకునే కార్యాచరణను వేగవంతం చేయాలి. వివిధ ప్రభుత్వ, పార్టీలలో చురుకుగా ముందుకు వెళ్లాలనుకుంటున్న బహుజన కార్యకర్తలను, నాయకులను తగిన విధంగా ప్రోత్సహించే విధానాన్ని అవలంభించాలి. ఇప్పటికే పలు సమస్యలపై దీర్ఘకాల ప్రయోజనాలతో ఉద్యమిస్తున్న బహుజన నాయకులకు చక్కని వేదిక పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అవుతుంది. ఇప్పటీకే న్యాయకత్వం బలంగా ఉందనే సందేశాన్ని ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా బహుజనుల సమస్యల పై గళాన్ని చక్కగా వినిపించింది. ప్రభుత్వాలలో పదవులు అనుభవిస్తున్న బహుజనులు, నాయకులు కూడా చెయ్యలేని కదలికను కేవలం %భూా=ూ% చెయ్యగలుగుతుంది. ఇదే చైతన్యంతో మరింత ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కోరుకొంటున్నాను.

**డాక్టర్ మోదుగుల సుబ్బారావు**
**తెలుగు సంస్కృత భాషోపాధ్యాయుడు**
**94928 41259.**

# ఆరోగ్యానికి యోగా!



ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్యూనిటీని బలోపేతం చేసుకోవాలంటే రోజూ యోగా చేయాల్సిందే! యోగాసనాలు ఒత్తిడి కలిగించే హార్మోన్లను నియంత్రించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అయ్యేలా చేస్తాయి. రోజూ అరగంట యోగా చేస్తే ఆరోగ్యం మీ వెంటే ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచే కొన్ని యోగాసనాలు ఇవి...

త్రికోణాసనం

భుజాలు, ఛాతీ భాగం, కాళ్లు బలోపేతం అవుతాయి. శరీరం రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తొలగిపోతుంది. రక్తప్రసరణ మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరగడానికి ఈ యోగాసనం చక్కగా ఉపయోగపడుతుంది. నిటారుగా నిలుచోవాలి. కాళ్లు కాస్త ఎడంగా పెట్టాలి. రెండు అడుగుల దూరం ఉండేలా చూసుకుంటే మరీ మంచిది. మెల్లగా శరీరాన్ని కుడివైపుకు వంచాలి. మెకాళ్లు వంచకూడదు. తరువాత కుడి చేయి నేల మీద ఆనించాలి. ఎడమ చేతిని నిటారుగా పైకి ఎత్తాలి. చూపు ఎడమ చేతి వైపే ఉండాలి. ఎంత సేపు వీలైతే అంతసేపు ఆ భంగిమలో ఉండాలి. తరువాత ఇంకోవైపు చేయాలి. రెండు, మూడుసార్లు ఈ ఆసనం వేయాలి.

చక్రాసనం

ఈ ఆసనం వల్ల ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. వెన్ను కండరాలు గట్టిపడతాయి. పొట్ట దగ్గర కొవ్వు కరిగిపోతుంది. వెల్లకిలా పడుకోవాలి. కాళ్లను మలిచి పాదాలు నేలపై ఆనించి పెట్టాలి. చేతులను వెనక్కి తీసుకుని చెవుల పక్కన ఆనించాలి. చేతులపై, పాదాలపై బరువును మోస్తూ శరీరాన్ని పైకి లేపాలి. ఈ భంగిమలో బరువు మొత్తం అరచేతులపై, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనం ఎంతసేపు వీలైతే అంతసేపు చేయాలి. తిరిగి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

ధనురాసనం

ఈ ఆసనం వేయడం వల్ల రక్తసరఫరా మెరుగవుతుంది. కండరాలు బలోపేతం అవుతాయి. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. నేలపై బోర్లా పడుకోవాలి. నెమ్మదిగా చేతులను వెనక్కి తీసుకోవాలి. కాళ్లను మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి లేపాలి. చేతులతో పాదాల దగ్గర పట్టుకోవాలి. గట్టిగా శ్వాసను పీల్చుతూ చేతులతో కాళ్లను లాగాలి. తలను, ఛాతీ భాగాన్ని వీలైనంత పైకి లేపాలి. ఈ ఆసనంలో శరీరం ధనస్సులా వంగాలి. ఆ భంగిమలో ఎంతసేపు వీలైతే అంత సేపు ఉండాలి. తరువాత నెమ్మదిగా సాధారణ స్థితికి రావాలి. ఈ ఆసనాన్ని రెండు, మూడుసార్లు చేయాలి.

పశ్చిమోత్తాసనం

పొట్ట దగ్గర కొవ్వు కరగడానికి ఈ ఆసనం ఉపయోగపడుతుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. వెన్నుకండరాలు బలోపేతం అవుతాయి. కాళ్లు చాపి, దగ్గరగా పెట్టి రిలాక్స్‌గా కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులు పైకెత్తి శ్వాసను గట్టిగా పీల్చి ముందుగా వంగాలి. మోకాళ్లు వంగకుండా చేతులతో కాలి వేళ్లను అందుకోవాలి. కాసేపు అదే భంగిమలో ఉండి తిరిగి యథాస్థానానికి చేరుకోవాలి.

శలభాసనం

ఈ ఆసనంతో బలహీనత, నిస్సత్తువ దూరమవుతాయి. ఒత్తిడి దూరమవుతుంది. శరీరం తేలికవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. నేలపై బోర్లా పడుకోవాలి. పొట్ట, ఛాతీ భాగం నేలను తాకుతూ ఉండాలి. కాళ్లు చాపి పెట్టుకోవాలి. మోకాళ్ల దగ్గర వంచకూడదు. తరువాత నెమ్మదిగా రెండు కాళ్లు పైకి లేపాలి. అదే సమయంలో తల భాగం పైకి లేపాలి. ఛాతీ భాగం ఎంత వీలైతే అంత పైకి లేపాలి. ఈ భంగిమలో కనీసం పది సెకన్ల పాటు ఉండాలి. నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

బకాసనం

తల, మెడ భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. శ్వాసక్రియ రేటు పెరుగుతుంది. వెన్ను బలోపేతం అవుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది.

కాళ్లపై కూర్చుని రెండు చేతులు నేలపై ఆనించాలి. నెమ్మదిగా చేతులపై బరువును మోస్తూ, బ్యాలెన్స్‌ను నియంత్రించుకుంటూ కాళ్లు పైకి లేపాలి. ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు భంగిమలో ఉండాలి.

విపరీత కరణి

నరాల వ్యవస్థకు సాంత్వన చేకూరుతుంది. ఇమ్యూనిటీ బలోపేతం కావడానికి ఈ ఆసనం సహాయపడుతుంది. తలనొప్పి, ఒత్తిడి దూరమవుతాయి. వెల్లకిలా పడుకోవాలి. కాళ్లు రెండు నెమ్మదిగా పైకి లేపాలి. 90 డిగ్రీల కోణంలో ఉండేలా కాళ్లను పెట్టాలి. మోకాళ్లు వంగకూడదు. అరచేతులు నేలపై అనించి ఉండాలి. ఎంతసేపు వీలైతే అంత సేపు భంగిమలో ఉండి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

## ఈ ఆహారాన్ని ఒక నెల పాటు తింటే, జుట్టు బాగా వేగంగా పెరుగుతుంది

పొడవాటి, బలమైన మరియు మెరిసే జుట్టు దాదాపు అందరి కల, కానీ ప్రతి ఒక్కరూ దాన్ని పొందాలనుకోవడం లేదు. కానీ మీ నెత్తిని ఆరోగ్యంగా ఉంచడం చాలా ముఖ్యం. అయితే ఇందుకోసం మీ డైట్ పట్ల శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అందరి జుట్టు భిన్నంగా ఉంటుంది. ఇది అనేక రూపాలను తీసుకోవచ్చు. ఆరోగ్య సంరక్షణను సవాలు చేసే అనేక పరిస్థితులు మీలో ఉన్నాయి. అయితే ఇవన్నీ పరిష్కరించడంలో ఆహారం ఒక ముఖ్యమైన అంశం.

జుట్టు రాలడం అనేది మీలోని అనారోగ్యానికి సంకేతం. ప్రతి హెయిర్ ఫోలికల్ కఠినమైన ప్రోటీన్ కెరాటిన్ కలిగి ఉన్న కణాలతో రూపొందించబడింది. మీ జుట్టు పొడవుగా మరియు బలంగా ఉండటానికి వాటిని ఖనిజాలు మరియు విటమిన్లతో క్రమం తప్పకుండా పోషించాలి. జుట్టు పెరుగుదలకు మీరు తప్పనిసరిగా కొన్ని ఆహారాలు తినాలి. ఇది ఖచ్చితంగా మీ రోజువారీ ఆహారంలో చేర్చాలి. కాబట్టి, ఆరోగ్యకరమైన జుట్టు వేగంగా పెరగడానికి సహాయపడే ఉత్తమ ఆహారం ఏమిటి? ఈ ఆహారాన్ని ఒక నెల పాటు తినడానికి ప్రయత్నించండి. ఇది మీ జుట్టు ఆరోగ్యానికి చాలా సహాయపడుతుంది.

గుడ్లు

మీ జుట్టు ప్రోటీన్‌తో తయారవుతుంది, కాబట్టి మీ ఆహారంలో మీకు తగినంత ప్రోటీన్ ఉందని నిర్ధారించుకోవాలి. జుట్టు ఆరోగ్యం మరియు జుట్టు పెరుగుదలకు ప్రోటీన్ ఒక ముఖ్యమైన అంశం. గుడ్లు ప్రోటీన్ యొక్క అత్యంత ధనిక సహజ వనరులలో ఒకటి. రోజూ దీన్ని తినడానికి జాగ్రత్త తీసుకోవాలి. మీరు ప్రతిరోజూ తినలేకపోతే, వారానికి కనీసం మూడు లేదా నాలుగు సార్లు గుడ్లు తినడం అలవాటు చేసుకోండి. దీనివల్ల మంచి జుట్టు వస్తుంది అనడంలో సందేహం లేదు. మీ జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే ఒక నెల రోజుల పాటు వీటిని అలవాటు చేసుకుంటే మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది.

పాలకూర మరియు ఇతర ముదురు ఆకు కూరలు

మీ జుట్టు కణాలకు ఐరన్ ఒక ముఖ్యమైన ఖనిజం. నిజానికి, శరీరంలో ఇనుము లోపం జుట్టు రాలడానికి దారితీస్తుంది. మీ శరీరంలో ఇనుము తక్కువగా ఉన్నప్పుడు, ఆక్సిజన్ మరియు పోషకాలు హెయిర్ ఫోలికల్స్ మరియు ఫోలికల్స్ కు రావు, ఇవి పెరుగుదలను తగ్గిస్తాయి మరియు మీ హెయిర్ ఫోలికల్స్ ను బలహీనపరుస్తాయి. ఇది జుట్టు విచ్ఛిన్నం మరియు జుట్టు రాలడానికి దారితీస్తుంది. ఈ పరిస్థితిని నయం చేయడానికి మీరు ఇనుము అధికంగా ఉండే ఆకు కూరగాయలను తినాలని మేము చెబుతున్నాము. దీని ద్వారా మనం జుట్టు ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు.

ఆమ్ల ఫలాలు

ఐరన్ పీల్చుకోవడానికి మీ శరీరానికి విటమిన్ సి అవసరం. అందువల్ల సిట్రస్ పండ్లను మీ ఆహారంలో చేర్చాలి. మీ రోజువారీ విటమిన్ సి మోతాదు పొందడానికి రోజుకు ఒక నిమ్మకాయ సరిపోతుందని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. చల్లటి గాజు నిమ్మకాయ నీరు లేదా నారింజ రసం తాగడం ఈ పరిస్థితులన్నింటికీ ఉత్తమ నివారణలలో ఒకటి. మీరు నారింజ రంగును ఎంచుకోవచ్చు. హెయిర్ షాఫ్ట్‌లకు అనుసంధానించే కేశనాళికలను బలోపేతం చేసే కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి కూడా అవసరమవుతుంది, ఇది క్రమం తప్పకుండా పోషకాల సరఫరాను నిర్ధారిస్తుంది మరియు జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. మీరు ఒక వారంలో మార్పును చూడవచ్చు.

నట్స్

జీడిపప్పు ఆరోగ్యానికి చాలా మంచిదని చెప్పడంలో సందేహం లేదు. కానీ మీ ఆరోగ్యానికి ఇది ఎంత మంచిదో తరచుగా ప్రజలకు తెలియదు. ఇందులో ఉన్న ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు జుట్టు పెరుగుదలకు తోడ్పడతాయి. మీ శరీరం ఈ ఆరోగ్యకరమైన కొవ్వులను ఉత్పత్తి చేయలేనందున, అవి ఆహారం నుండి ఉత్పత్తి కావాలి. బాదంపప్పు, అక్రోట్లను ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. అదేవిధంగా అవిసె గింజలు జుట్టుకు ఆరోగ్యకరమైన చిరుతిండిగా పనిచేస్తాయి మరియు జుట్టుకు ముఖ్యమైన నూనెలను అందిస్తాయి.



ధాన్యాలు

తృణధాన్యాలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తరచుగా ప్రజలకు ధాన్యం ఏమిటో తెలియదు. ధాన్యాలలో ఇనుము, జింక్ మరియు బి విటమిన్లతో పాటు బయోటిన్ ఉంటుంది. కణాల విస్తరణకు బయోటిన్ అవసరం మరియు మీ జుట్టు పెరగడానికి అవసరమైన అమైనో ఆమ్లాల (ప్రోటీన్లు) ఉత్పత్తిలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు ఈ అలవాటును మీ ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకుంటే, మీరు ఆరోగ్య సంరక్షణ గురించి రెండుసార్లు ఆలోచించాల్సిన అవసరం లేదు. ఇది మీ ఆరోగ్య సంక్షోభాలన్నింటినీ తొలగిస్తుంది. ఇది జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుందనడంలో సందేహం లేదు.

క్యారెట్

జుట్టు వేగంగా పెరగడానికి రోజూ క్యారెట్ జ్యూస్ తాగాలి. జుట్టు శరీరంలో వేగంగా పెరుగుతున్న కణజాలాన్ని కలిగి ఉంటుంది మరియు ప్రతి కణానికి పెరుగుదలకు విటమిన్ ఎ అవసరం. జుట్టు పెరుగుదలను పెంచడానికి మరియు మూలాలను ఆరోగ్యంగా ఉంచడానికి క్యారెట్లు సహజ సెబమ్ ఆయిల్ ఉత్పత్తికి సహాయపడతాయి. ఇది చర్మానికి మరియు జుట్టుకు అందించే ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆరోగ్య సంరక్షణ గురించి రెండుసార్లు ఆలోచించకుండా మనం క్యారెట్లను ఉపయోగించవచ్చు. ఇవన్నీ మీ ఆరోగ్య సంరక్షణకు గొప్పవి. అందువల్ల, జుట్టుకు క్యారెట్ యొక్క ప్రయోజనాలను గుర్తించండి.

అవోకాడో

అవోకాడోలో ఉండే విటమిన్ ఇ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి ఫోలికల్స్ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. చమురు మరియు పిహెచ్ స్థాయిలు స్వంత లయతో నిర్వహించబడతాయి. దీన్ని మించి జుట్టు వెంట్రుకలను అడ్డుకుంటుంది మరియు జుట్టు పెరుగుదలను నివారిస్తుంది. అవోకాడో విటమిన్ ఇ యొక్క అద్భుతమైన మూలం, ఇది ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులలో కూడా సమృద్ధిగా ఉంటుంది. మీరు దీన్ని మీ అల్పాహారానికి చేర్చవచ్చు లేదా గ్రీన్ స్మూతీగా ఉపయోగించవచ్చు.

## అల్లం వాడకం మీ అందానికి హామీ ఇస్తుంది





అల్లం చాలా వంటలలో ఉపయోగించే సాధారణ మసాలా. కానీ మీ అందాన్ని పెంచడానికి దీనిని అనేక విధాలుగా ఉపయోగించవచ్చు. అల్లం ఔషధ లక్షణాలను కలిగి ఉంది, ఇది మీరు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు దీర్ఘకాలిక ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో యాంటీమైక్రోబయాల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, ఖనిజాలు మరియు విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి.

అందువల్ల, మీ సాధారణ చర్మం మరియు జుట్టు సమస్యలను పరిష్కరించడానికి అల్లంను కాస్మెటిక్ ఉత్పత్తిగా ఉపయోగించవచ్చు. అందాన్ని పెంచడానికి మీరు అల్లంను వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. ఆ మార్గాలు ఏమిటో చూద్దాం.

ముఖం మీద అల్లం టోనర్ గా పనిచేస్తుంది

ముఖం మీద టోనర్‌గా ఉపయోగించడానికి అల్లం చాలా బాగుంటుంది. ఇది చర్మాన్ని పూర్తిగా శుభ్రపరుస్తుంది, హైపర్‌పిగ్మెంటేషన్‌ను తొలగిస్తుంది, స్కిన్ టోన్‌ను తొలగిస్తుంది మరియు మీ ముఖాన్ని ప్రకాశవంతంగా మరియు అందంగా చేస్తుంది. అల్లం చిన్న ముక్క తీసుకొని ముఖం మీద రాయండి. కళ్ళను తాకకుండా ఐదు నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత మీ ముఖాన్ని బాగా కడగాలి. అల్లం రసంతో తేనె కలపడం ద్వారా మీరు టోనర్ కూడా చేసుకోవచ్చు. ఒక అడుగు వెచ్చని పారాఫిన్‌లో 3 సార్లు ముంచండి, పొరల మధ్య పాజ్ చేసి వాటిని ఆరబెట్టండి.

ముఖానికి వేసే ముసుగు

ఫేస్ మాస్క్ కోసం అల్లం ఉపయోగించడం వల్ల మీకు మంచి ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చర్మం రంధ్రాలలో చిక్కుకున్న దుమ్ము మరియు ధూళిని వదిలించుకోవడానికి మరియు మొటిమలు లేదా మచ్చలను తొలగించడానికి మీకు సహాయపడుతుంది. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి మీకు కొంచెం అల్లం పొడి, పసుపు పొడి, తేనె మరియు రోజ్ వాటర్ అవసరం. వాటిని బాగా కలపండి మరియు ముఖం మీద అప్లై చేసి 20 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోండి.

ఫేస్ స్క్రబ్

చర్మ సమస్యల నుండి బయటపడటానికి మీరు అల్లం ఫేస్ స్క్రబ్‌ను ఉపయోగించవచ్చు. బ్రౌన్ షుగర్, అల్లం మరియు ఆలివ్ ఆయిల్ తో మసాజ్ చేయండి.

అల్లం హెయిర్ టానిక్

జుట్టుకు అల్లం రాస్తే బాగా పనిచేస్తుంది. ఇది తలమీద పోషిస్తుంది మరియు శుభ్రపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. జోజోబా నూనెను కొన్ని అల్లం నీటితో కలపండి మరియు జుట్టు మూలాలపై వర్తించండి. తరువాత తేలికపాటి షాంపూ మరియు కండీషనర్‌తో శుభ్రం చేసుకోండి.

అల్లం నీటిలో స్నానం చేయండి

అల్లం మీ శరీరం నుండి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. ఎలాంటి మంట మరియు నొప్పి నుండి ఉపశమనం పొందడానికి, అల్లం స్నానం చేయడానికి తప్పకుండా ప్రయత్నించండి. మీరు చేయాల్సిందల్లా స్నానపు నీటిలో కొద్దిగా ఉప్పు మరియు అల్లం రసం జోడించండి. నీటితో అల్లం కలపడం మరియు స్నానం చేయడం వల్ల మీ శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

పాద సంరక్షణ కోసం అల్లం

అందాన్ని పెంచడానికి అల్లం ఉపయోగించటానికి ఇది మరొక అద్భుతమైన మార్గం. మీ పాదాలను రక్షించడానికి అల్లం ఉపయోగించవచ్చు. ఇది మీ పాదాల చర్మాన్ని మృదువుగా మరియు ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కొంచెం నిమ్మరసం మరియు అల్లం వేసి పాదాలకు స్క్రబ్‌గా రాయండి. తరువాత ఒక గిన్నెలో వెచ్చని నీరు పోసి, అల్లం మరియు ఆవాలు పొడి వేసి మీ పాదాలను నానబెట్టండి. మీ పాదాలను ఈ నీటిలో 15-20 నిమిషాలు నానబెట్టండి.




# స్టార్ కిడ్స్‌తో స్టార్ డైరెక్టర్ సినిమాలు..!



క్రియేటివ్ డైరెక్టర్ గుణశేఖర్ కమర్షియల్ చిత్రాలతో పాటుగా పౌరాణిక చారిత్రక నేపథ్యంలో సినిమాలు తెరకెక్కిస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. భారీ సెట్స్ - వీఎఫెక్స్ - భారీ బడ్జెట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన గుణశేఖర్.. అద్భుతమైన టేకింగ్ తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తాడు. స్టార్ హీరోలతో విజయవంతమైన సినిమాలు చేసిన ఈ స్టార్ డైరెక్టర్.. స్టార్ కిడ్స్ తో సినిమా చేయడంలో కూడా ప్రసిద్ధి చెందారు. 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' సినిమాతో బాలనటుడిగా వెండితెరకు పరిచయమైన నందమూరి వారసుడు జూనియర్ ఎన్టీఆర్ ని లీడ్ రోల్ లో తీసుకొని 'రామాయణం' చిత్రాన్ని రూపొందించారు గుణశేఖర్. ఈ సినిమా జాతీయ చలన చిత్ర అవార్డ్ అందుకోవడమే.. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో గోల్డెన్ ఎలిఫాంట్ అవార్డ్ సాధించింది. ఇక అనుష్క శెట్టి - రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలో తెరకెక్కించిన 'రుద్రమదేవి' చిత్రంతో హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ - కుమార్తె మేధలను యాక్టింగ్ డెబ్యూ చేయించారు. 'రుద్రమదేవి' సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకుని "శాకుంతలం" అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న గుణశేఖర్.. ఈ చిత్రంతో అల్లు ఫ్యామిలీ నాలుగో తరాన్ని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తన ముద్దు ముద్ద మాటలతో అల్లరి చేష్టలతో ఆకట్టుకునే అల్లు అర్జున్ ముద్దుల కూతురు అర్హ.. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించిన అగ్ర దర్శకుడు.. అర్హ తో షూటింగ్ కూడా మొదలు పెట్టేసాడు. ఇదిలా ఉంటే గుణశేఖర్ తదుపరి ప్రాజెక్ట్ లో మరో స్టార్ కిడ్ ని ఇంట్రడ్యూస్ చేయనున్నారని టాక్ నడుస్తోంది. అది ఎవరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తనయుడు అభయ్ రామ్. దగ్గుబాటి రానా తో తలపెట్టిన 'హిరణ్యకశ్యప' సినిమాతో అభయ్ ను గుణశేఖర్ లాంచ్ చేయాలని చూస్తున్నారట. తారక్ తో 'బాల రామాయణం' సినిమా చేసిన గుణ శేఖర్.. నందమూరి మూడో తరాన్ని ఇంట్రడ్యూస్ చేసే బాధ్యత తీసుకుంటారో లేదో చూడాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. ఇకపోతే ప్రస్తుతం గుణశేఖర్ రూపొందిస్తున్న 'శాకుంతలం' చిత్రంలో సమంత అక్కినేని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మలయాళ హీరో దేవ్ మోహన్ మరో కీ రోల్ ప్లే చేస్తున్నాడు. మహాభారత గాథలోని ఆదిపర్వం నందు గల శకుంతల - దుష్యంతుడి ఎపిక్ ప్రేమ కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది.

ఈ చిత్రానికి సంగీత బ్రహ్మ మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో డీఆర్పీ - గుణా టీమ్ వర్క్స్ పతాకంపై గుణశేఖర్ కుమార్తె నీలిమ గుణ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. దీని తర్వాత 'హిరణ్యకశ్యప' సినిమాని పట్టాలెక్కించే ప్లాన్ లో ఉన్నారు గుణశేఖర్. ఇదే క్రమంలో సూపర్ స్టార్ మహేష్ బాబు తో 'ప్రతాపరుద్రుడు' అనే హిస్టారికల్ మూవీ చేసే ఆలోచన చేస్తున్నారని సమాచారం.

# నేచురల్ స్టార్ "మాలిక్" ఎలా ఉందంటే..!




కరోనా నేపథ్యంలో థియేటర్లు మూతబడి ఉండటంతో సినిమాలన్నీ ఓటీటీ వేదికలలో రిలీజ్ అవుతున్నాయి. తెలుగులో ఇప్పుడు పెద్ద సినిమాలు ఓటీటీ బాట పడుతున్నాయి కానీ.. మలయాళ హిందీ భాషల్లో ఎప్పటి నుంచో క్రేజీ మూవీస్ డిజిటల్ రిలీజ్ చేసన్తూ వస్తున్నారు. ఇప్పటికే 'సి యూ సూన్' 'ఇరుల్' 'జోజి' వంటి చిత్రాలను డైరెక్ట్ ఓటీటీ విధానంలో విడుదల చేసిన మలయాళ విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్.. తాజాగా "మాలిక్" అనే మరో చిత్రానికి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఈ చిత్రం గురువారం రాత్రి 10 గంటల నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. 'మాలిక్' ట్రైలర్ తోనే ఫహాద్ ఫాజిల్ మరోసారి తన పెర్ఫార్మన్స్ తో మరోసారి మెస్మరైజ్ చేయబోతున్నారని అర్థం అయింది. సినిమా రిలీజ్ అయ్యాక మలయాళం నుంచి మరో మంచి మూవీ వచ్చిందని కామెంట్స్ వస్తున్నాయి. సినీ విమర్శకులు సైతం ఏ ఏడాది వచ్చిన బెస్ట్ మూవీస్ లో ఇదొకటి అని రివ్యూస్ ఇచ్చారు. 'ట్రాన్స్' 'అనుకోని అతిథి' వంటి సినిమాలలో ఫహాద్ యాక్టింగ్ కి ఫిదా అయిన తెలుగు ప్రేక్షకులు.. సబ్ టైటిల్స్ తో 'మాలిక్' సినిమా చేస్తున్నారని తెలుస్తోంది. కొన్ని దశాబ్దాలపాటు అణచివేతకు గురి అవుతున్న తన సామాజిక వర్గ ప్రజలను కాపాడుకుంటూ ఉద్యమనేతగా ఎదిగిన సులేమాన్.. ఓ పెద్ద డాన్ గా ఎలా అయ్యాడు.. ఈ క్రమంలో అతను ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే కథాంశంతో 'మాలిక్' సినిమా రూపొందింది. 'గాడ్ ఫాదర్' 'నాయకుడు' 'వన్స్ అపాన్ ఎ టైం ఇన్ అమెరికా' వంటి సినిమాల తరహాలోనే ఈ పొలిటికల్ థ్రిల్లర్ మెప్పించిందని ఆడియన్స్ చెబుతున్నారు. ప్రయోగాత్మక చిత్రాల్లో తనదైన విలక్షణ నటనతో క్రేజీ స్టార్ గా మారిపోయిన ఫహాద్.. మరోసారి 'మాలిక్' లో తన నటనతో ఆకట్టుకున్నారని తెలుస్తోంది. విభిన్నమైన షేడ్స్ - లుక్స్ లో కనిపించడమే కాకుండా.. కొన్ని చోట్ల అగ్రెసివ్ గా మరికొన్ని చోట తన మెచ్యూర్డ్ యాక్టింగ్ తో కట్టిపడేశారని అంటున్నారు. హీరోయిన్ నిమిషా సజయన్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఫాహాద్ కు పోటీగా నటించిందని చెబుతున్నారు. ఫహాద్ తో 'టేకాఫ్' 'సీ యూ సూన్' వంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు మహేష్ నారాయణన్.. "మాలిక్" చిత్రాన్ని తెరకెక్కించారు. గ్యాంగ్ స్టర్ డ్రామాల స్ఫూర్తితో రాసుకున్న కథతో ప్రేక్షకులను మెప్పించారు మహేష్. ఈ చిత్రంలో జోజు జార్జ్ - వినయ్ ఫోర్ట్ - జలజా - దిలీష్ పోథన్ - దినేష్ ప్రభాకరన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సుశిన్ శ్యామ్ సంగీతం సమకూర్చగా.. సను జాన్ సినిమాటోగ్రఫీ అందించారు. ఆంటో జోసెఫ్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# చీర పైకెత్తి కట్టుకుంటే.. అదేంది మేడమ్ అన్నారట




రీమేక్ సినిమాలకు పెద్ద సమస్య.. అన్ని విషయాల్ని ఒరిజినల్ తో పోల్చి చూస్తుంటారు. మక్కీకి మక్కీ దించినా తప్పే. అలా అని కాస్తంగా స్వేచ్ఛను తీసుకొని నేటివిటీకి తగ్గట్లు మార్పులు చేసుకున్నా కష్టమే. వంటకంలో ఏ చిన్న తేడా వచ్చినా మొత్తానికే మోసం వచ్చే పరిస్థితి. రీమేక్ లో ఇలాంటి కష్టాలు తప్పవు. అందునా.. స్టార్ హీరోలు చేసే రీమేక్ ల విషయంలో కష్టాలు మామూలుగా ఉండవన్న సంగతి తెలిసిందే. మరో నాలుగు రోజుల్లో వెంకటేశ్ నటించిన మోస్ట్ ఎవైటింగ్ మూవీ 'నారప్ప' ఓటీటీ ఫ్లాట్ ఫాం ద్వారా విడుదల కానుందన్న సంగతి తెలిసిందే. థియేటర్లు ఇప్పట్లో తెరుచుకునే అవకాశం లేకపోవటంతో.. మిగిలిన వారి అభ్యంతరాల్ని పక్కన పెట్టేసి.. సంప్రదాయ పద్దతిలో కాకుండా కొత్త ట్రెండ్ కు తెర తీసేలా.. ఓటీటీలో విడుదలకు చిత్ర నిర్మాత ఓకే అనేశారు. దీంతో.. ఈ సినిమాకు సంబంధించిన విశేషాల మీద కొత్త ఆసక్తి వ్యక్తమవుతోంది. రొటీన్ కు భిన్నమైన ఈ సినిమాలో చాలానే విశేషాలు ఉన్నాయి. సాధారణంగా హీరోయిన్ అన్నంతనే గ్లామర్ కు పెద్ద పీట వేయటమే కాదు.. వీలైనంత అందంగా కనిపించేందుకు తెగ కసరత్తు చేస్తుంటారు. కానీ.. నారప్పలో మాత్రం అందుకు భిన్నం. పాత్ర స్వభావ రీత్యా.. ఇందులోని పాత్రలన్ని డీ గ్లామర్ గా కనిపించాలి. ఏ ఫ్రేమ్ లో అయినా కాస్తంత బ్రైట్ గా కనిపిస్తే.. వెంటనే వచ్చి ముఖాన్ని డల్ గా మార్చేసే వారంట. ఇలా సినిమాలో ముఖాలు ఏవీ ఫ్రెష్ గా కనిపించవని చెబుతోంది నటి ప్రియమణి. సాధారణంగా ఏ సినిమాలో అయినా హీరోయిన్ పాత్ర స్కిన్ టోన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. నారప్పలో మాత్రం అందుకు భిన్నంగా స్కిన్ టోన్ డార్క్ చేసేందుకు కష్టపడేవారట. దీంతో.. డల్ గా కనిపించటానికి చాలానే కష్టపడాల్సి వచ్చిందని చెప్పింది. ఈ మూవీలో ప్రియమణి పాత్ర పేరు సుందరమ్మ. పెళ్లీడుకు వచ్చిన కొడుకు ఉంటారు. సినిమాలో కథకు తగ్గట్లు.. తన చీరను బాగా పైకెత్తి కట్టుకోవాల్సి వచ్చిందని.. దీంతో తన పర్సనల్ స్టాఫ్ సైతం.. అదేంటి మేడం.. మీరు చీరను అలా పైకెత్తి కట్టుకున్నారని అడిగేవారట. తన సిబ్బంది ముంబయి వారు కావటంతో వారికి నేటివిటీ అర్థమయ్యేది కాదని.. దీంతో.. వారికి అర్థమయ్యేలా చెప్పాల్సి వచ్చేదన్నారు. అంతేకాదు.. ఈ సినిమాలో తన హెయిర్ స్టైల్ ను సైతం తానే చెప్పి చేయించుకున్నట్లు చెప్పారు. షూట్ లో ఎప్పుడైనా ముఖం కాస్తంత ఫ్రెష్ గా కనిపిస్తే చాలు.. వెంటనే వచ్చి డల్ చేసే వరకు ఊరుకునే వారు కాదని చెప్పింది. ఇలాంటి అనుభవం చాలా తక్కువ సందర్భాల్లోనే గ్లామర్ నటీమణులకు ఎదురవుతుందని చెప్పాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com